మహాసెల్ — గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి : fb.com/vaartha

PUBLISHED FROM TIRUPATHI, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 202, పేజీలు : 10+4 వెల : 8.00


సిజెఐ రమణకు గౌరవ డాక్టరేట్ ప్రదానం 2లో

3 రాష్ట్రాలను ముంచేస్తున్న భారీ వర్షాలు 5లో

# న్యాయవ్యవస్థ కీలకం

విశ్వాసం కోల్పోతే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం: సిజెఐ రమణ

విజయవాడలో సిఎం జగన్‌తో కలిసి న్యాయస్థానాల నూతన భవనాలను ప్రారంభించిన జస్టిస్ వెంకటరమణ

తానే శంకుస్థాపన చేసి, ప్రారంభించడం ఆనందంగా ఉందన్న సిజెఐ

జస్టిస్ ఎన్వీ రమణకు ప్రభుత్వం గౌరవ ఆతిథ్యం



శనివారం విజయవాడలో న్యాయస్థానాల నూతన భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ. చిత్రంలో హైకోర్టు సిజె మిశ్రా, సిఎం జగన్ తదితరులు

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయ వ్యవస్థపై విశ్వాసం కోల్పోతే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదమని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణ వ్యాఖ్యానించారు. ప్రజలందరికి సత్వర న్యాయం చేకూర్చే బాధ్యత న్యాయవాదులపై ఉందన్నారు. న్యాయ వ్యవస్థలో ఖాళీలను భర్తీ చేసుకుంటూ వచ్చామన్నారు.విజయవాడ న్యాయస్థానాల ప్రాంగణంలో నిర్మించిన జీ+7 నూతన భవనాలను శనివారం ఉదయం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ ప్రారంభించారు.ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, సిఎం జగన్‌తో కలిసి జస్టిస్ ఎన్వీ రమణ కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు.అనంతరం జ్యోతి ప్రజ్వలనను సిఎం ≫7



శనివారం హిమాచల్ ప్రదేశ్‌లోని కంగ్రా జిల్లాలో భారీ వరదలకు కొట్టుకుపోతున్న చక్కీ నది రైల్వే వంతెన

కొట్టుకుపోయిన వంతెన

## మున్నూరు కాపులకు బిసి-డి కింద గుర్తింపు

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** మున్నూరు కాపు కులస్తులకు ఏపీ ప్రభుత్వం శుభవార్తను తెలిపింది.ఈ కులస్తులను బీసీ రిజర్వేషన్ పరిధిలోకి తీసుకుంది.బిసి–డి కింద గుర్తింపును ఇచ్చింది.మున్నూరు కాపులకు బిసి–డి కింద కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీలో మున్నూరు కాపులు సుదీర్ఘకాలం నుంచి తమకు బిసి–డి పరిధిలో రిజర్వేషన్‌కింద కుల ధృవీకరణ పత్రాలు కోరుతున్నారు. సిఎం జగన్‌ఇటీవల గోదావరి జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న సందర్భంలో తమకు బిసి ధృవీకరణ పత్రాలు ఇవ్వడంలో అధికారులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.తమకు కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు.వారికి తగిన న్యాయం చేస్తామని సిఎం జగన్ వాగ్దానం చేసారు.ఆయన వారికి ఇచ్చిన హామీని అనుసరించి మున్నూరు కాపులను బిసి–డి కింద కులధృవీకరణ పత్రం ఇవ్వాలనిఆదేశిస్తూ ప్రభుత్వం అన్ని రెవెన్యూ కార్యాలయాలకు, బిసి సంక్షేమ సంఘానికి ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులను అనుసరించి మున్నూరు కాపులకు అధికారులు బిసి–డి కింద కులధృవీకరణ పత్రాలు ఇస్తున్నారని ఏపీ కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపాశేషు వెల్లడించారు. సీఎం జగన్ ఆదేశాలకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు.

## రూ. 2,500 కోట్లతో రహదార్ల నిర్మాణం

### మొదటి విడత పనులు ఆరంభం

### 'నిడా' ద్వారా 720 కి.మీ విస్తరణ

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.2500 కోట్లు రహదారుల నిర్మాణం, నిర్వాహణ, మరమ్మత్తులను చేపట్టింది. రెండు దశలో చేపట్టిన ఈ పనుల్లో మొదటి విడుత పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి, రెండో విడుత పనులను ప్రారంభించేందుకు సన్నద్ధమవుతుంది.గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు రోడ్ల నిర్మాణం,మరమ్మత్తులపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించాలని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ఈ క్రమంలో ఆయన అధికారులతో ప్రతి మండల కేంద్రం నుంచి ఉమ్మడి జిల్లా కేంద్రాల వరకు రోడ్లను భారీగా వెడల్పు చేస్తున్నామని విషయాన్ని స్పష్టంచేసారు.ఎక్కడిక్కడ రహదారుల అభివృద్ధి నిత్య పర్యవేక్షణ చేస్తూ నిర్మాణ పురోగతిపై నివేదికలు తెప్పించుకుని కలెక్టర్లు,సంబంధిత ఉన్నతాధికారులు అప్రమత్తత్తో వ్యవహరించాలని ఆదేశించారు. మొత్తం 8వేల కిలో మీటర్లు నిడివి ఉన్న రహదారుల మరమ్మత్తులకు,నిర్వాహణకు రూ.2500 కోట్లతో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయన్నారు.ఇప్పటికి రూ.800కోట్లు బిల్లులు చెల్లించామన్నారు.నాబార్డు ఇ న్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్(నిడా)ద్వారా రూ.1,158 కోట్లు వ్యయం చేసి,720కిలో మీటర్లు రహదారులను వెడల్పు చేస్తున్నామన్నారు,ఇప్పటికే రూ.700కోట్లు బిల్లులు చెల్లించామన్నారు.సుమారు రూ.6,400 కోట్లుతో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు సహాయంతో మండల కేంద్రాల నుంచి ఉమ్మడి .జిల్లా కేంద్రాలకు రోడ్డు వెడల్పు చేస్తున్నామన్నారు. మొదటి విడుత పనులు ఆరంభమయ్యాయన్నారు.ఈ పనులు దాదాపు పూర్తి కావొచా ్చయన్నారు.రెండో విడుత పనులు డిసెంబరులో మొదలవుతాయని తెలిపారు. రూ.1,017 కోట్లతో సుమారు 5వేల కిలో మీటర్ల పంచాయితీ రాజ్ రోడ్లపనులను వచ్చేనెలల్లో ప్రారంభిస్తామన్నారు. జాతీయ రహదారుల కింద 99 ప్రాజెక్ట్‌లకు సంబంధించిన సుమారు 3,079 కిలో మీటర్లు మేర పనులు చేపడుతున్నట్లు తెలిపారు,ఇందు కోసం సుమారు రూ.29,249కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు.మరో 45 ప్రాజెక్టుల కింద సుమారు మరో 3వేల కిలో మీటర్లు పనులు డీపీఆర్ దశను దాటాయన్నారు.ఇందుకు రూ.29వేల కోట్లు వ్యయం కానున్నట్లు తెలిపారు. ఇవి కాకుండా ఇంటర్ స్టేట్ కనెక్టివిటీ కింద ఆరు ప్రాజెక్టులకుగాను, నాలుగు ప్రాజెక్ట్‌ల టెండర్లు పూర్తయినట్లు వివరించారు.పనులు కుడా అత్యంత వేగవంతంగా ఆరంభమవుతాయన్నారు.బెంగుళూరు నుంచి హైదారాబాద్ గ్రీన్‌ఫీల్డ్ పనులు డిసెంబరులో ప్రారంభమవుతాయన్నారు.జాతీయ రహదారులను అంతర రాష్ట్ర రోడ్లుతో అనుసంధానం చేసే పనులకు రూ.90వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.కొత్తగా ఏర్పడ్డ జిల్లాల కేంద్రాలను కలుపుతూ ఈ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో దాదాపు 14 ప్రాంతాల్లో రోప్‌వేల ≫2






## గోవిందుని చెంత అమాత్యుల బ్రేక్ దర్శనాల గోల

3లో

### కరోనా సమాచారం

| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 60.09.92 కోట్లు |
| మరణాలు-64.70 లక్షలు |
| దేశంలో |
| తాజా కేసులు - 13,272 |
| మరణాలు - 36 |
| తెలంగాణలో |
| తాజా కేసులు- 357 |
| మృతులు -0 |



## రైతుల కష్టాలు సర్కార్‌కు తెలియవా?

### నేతల ఆధిపత్య ధోరణిపై పవన్ కల్యాణ్ నిరసన

### కౌలురైతులకు చెక్కులు పంపిణీ చేసిన జనసేన అధినేత

**బద్వేలు, ఆగస్టు 20 ప్రభాతవార్త :** దేశ చరిత్రలో కౌలు రైతులకు భరోసా ఇచ్చిన పార్టీ జనసేన అని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. శనివారం కడప జిల్లా సిద్ధవటం మండలంలో కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల్లో ఆత్మహత్యలకు పాల్పడిన 175 రైతు కుటుంబాలకు చెక్కులు అందజేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కడప నుండి సిద్ధవటం వరకు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ సిద్ధులు తిరిగిన ప్రాంతంలో అన్నం పెట్టిన రైతుకే కష్టాలు రావడం దురదృష్ట కరం అన్నారు. ఇప్పటి వరకూ 5 జిల్లాల్లో 607 మంది ≫2




# సిజెఐ రమణకు గౌరవ డాక్టరేట్ ప్రదానం




సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీరమణకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న గవర్నర్ హరిచందన్, నాగార్జున వర్సిటీ వైస్‌ఛాన్సలర్ రాజశేఖర్. చిత్రంలో మంత్రి బొత్స ఉన్నారు.

## సామాజికాభివృద్ధిలో విద్యార్థి సంఘాల పాత్ర గణనీయం: రమణ

### పలువురికి పిహెచ్‌డి డిగ్రీలు ప్రదానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 20, ప్రభాతవార్త :** యూనివర్సిటీ 37,38స్నాతకోత్సవ వేడుకలు శనివారం వర్సిటీ డైక్‌మన్ ఆడిటోరియంలో పండగ వాతావరణంలో జరిగాయి. స్నాతకోత్సవం సందర్భంగా నాగార్జున యూనివర్సిటీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ నూతలపాటి వెంకట రమణకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ కార్యక్రమానికి వర్సిటీల చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రిన్సిపల్ సెక్రటరీ, చైర్మన్ హేమచంద్రారెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు. విసి పి రాజశేఖర్ అతి థులకు స్వాగతం పలికారు. విసి అధ్యక్షతన డిగ్రీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. పిహెచ్‌డి పూర్తి చేసిన వారికి గవర్నర్ చేతుల మీదుగా అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. వైస్ చాన్సలర్ రాజశేఖర్ మాట్లాడుతూ చాన్సలర్, గవర్నర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిశ్వభూషణ్ హరిచందన్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి రావడం యూని వర్సిటీకి గర్వకారణం అని అన్నారు.

ఈ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి అయిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం యూనివర్సిటికి గర్వకారణం అని తెలిపారు. ఈ గౌరవ డాక్టరేట్‌ను అందుకోవడానికి సమ్మతించినటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీ చరిత్రలో 46ఏళ్లలో ఎవరికి సాధ్యం కానటువంటి ఉన్నతస్థాయిని చేరుకోవడం సామాన్యమైన విషయంకాదని తెలిపారు. విసి మాట్లాడుతూ ఈ స్నాతకోత్సవంలో 39244 గ్రాడ్యుయేట్ మరియు పోస్టుగ్రాడ్యుయేట పట్టాలు, 775 పిహెచ్‌డి పట్టాలు వివిధ ఫ్యాకల్టీలలో ఇస్తున్నామని తెలిపారు. 228బంగారు పతకాలు, 18 బహుమతులను ఉత్తమ ప్రతిభ చూపిన పరిశోధక విద్యార్థులకు అందజేశారు. నాగార్జున విశ్వవిద్యాలయం ఈరోజు ఈ స్థితిలో ఉండడానికి ఇంతకుముందు పనిచేసినటువంటి పూర్వ ఉపకులపతుల కృషిని కూడా ఈ సందర్భంగా ప్రస్తుత విసి జ్ఞాపకం చేసుకున్నారు. కిందటి స్నాతకోత్సవం 27ఫిబ్రవరి, 2020తర్వాత విశ్వవిద్యాలయానికి 88ఇంటర్నేషనల్ ర్యాంకులు, 20నేషనల్ ర్యాంకులు, రెండు సర్టిఫికేట్‌లు, రెండు రికార్డులు మరియు మూడు అవార్డులు మొత్తంగా కలిపి 115 అవార్డులు వచ్చాయి అని తెలిపారు. ఈ అవార్డులన్నీ ప్రఖ్యాత ర్యాంకింగ్ సంస్థలైనటువంటి యుఐ గ్రీన్ మెట్రిక్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్, టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఎన్‌ఐఆర్ఎఫ్, లీడ్ ఇండియా టుడే, ద వీక్, ఎడ్యుకేషన్ వరల్డ్ నుంచి లభించాయని తెలిపారు. యూనివర్సిటీకి న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు ఉందని కూడా తెలిపారు. జస్టిస్ ఎన్వి రమణకు రాష్ట్ర గవర్నర్ భిశ్వభూషణ్ హరిచందన్‌కు గౌరవ డాక్టరేట్‌ని ప్రధానం చేశారు.

తదుపరి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ దేశాభివృద్ధికి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థులు, ఎంతగానో అవసం అని అభిప్రయాపడ్డారు. అటువంటి ఉన్నత విద్య అందిస్తున్నటువంటి విశ్వవిద్యాల యాల అభివృద్ధికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్న సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ మాట్లాడతూ విశ్వవిద్యాలయ చాన్సలర్, వైస్ చాన్సలర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తాను లా విద్యనభ్యసించినటువంటి యూనివర్సిటీలోనే గౌరవ డాక్టరేట్ పట్టానందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రమణ వారి విద్యార్థి దశను గుర్తుచేసుకుంటూ తాను లా అభ్యసించడానికి ప్రధానమైన కారణం యూనివర్సిటీ ఉద్యోగులు అని తెలిపారు. అప్పట్లో వివిధ ఉద్యోగ సంఘాలకు తాను గౌరవ అధ్యక్షుడిగా ఉండేవాడిని అని తెలిపారు. ఆ చనువుతో నన్ను యూనివర్సిటిలో లా విద్యను అభ్యసించమని కోరటం, తాను కూడా అందుకు అంగీకరించి జాయిన్ కావడం వెనువెంటనే జరిగిపోయాయి అని తెలిపారు. తాను విద్యార్థిగా ఉన్న సమయంలో తరగతి గదిలో కంటే ఎక్కువగా యూనివర్సిటీ క్యాంటిన్లో... యూనివర్సిటీలోని చెట్ల కింద విద్యార్థులతో దేశీయ, రాజకీయ మరియు అంతర్జాతీయ అంశాలను చాలా అర్థవంతంగా చర్చించేవారమని తెలిపారు. ఈ సందర్భంగ గురజాడ అప్పారావు చెప్పినటువంటి మాటలను ఆయన గుర్తుచేసుకున్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని గురజాడ చెప్పిన మాటలను గుర్తుచేసుకుంటూ సమాజంలో తోటి మనుషులకు మనం అండగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేశారు. సొంత లాభం కొంత మానుకో పొరుగు వారికి తోడుపడవోయ్ అనే గురజాడ మాటలను గుర్తుచేస్తూ, పొరుగువారికి కూడా సాయం చేయాలనే స్పృహ మనందరికీ ఉండాలకి కోరారు. విశ్వవిద్యాలయాలు సామాజిక సమస్యల పరిష్కారానికి వేదికలు కావాల్సిన అవసరాన్ని నొక్కి వక్కాణించారు. నేడు యువతలో సామాజిక స్పృహ కొరబడుతుందని ఇది సరైంది కాదన్నారు. సమాజాభివృద్ధిలో విద్యార్థి సంఘాల పాత్ర గణనీయమైందని సమస్యలను చర్చిండం లోనూ వాటిని పరిష్కరించడంలోనూ ప్రశ్నించడం లోనూ... ఎంతో చర్చలో జరగవలసిన అవసరం ఉందన్నారు. నాడు తాము చదువుకునే రోజుల్లో ఏ సంఘాలు మీటింగ్ ఏర్పాటు చేసినా ఆయా మీటింగ్‌లకు వెళ్లి తమ భావాలను వ్యక్తపరిచేవారం అని స్నేహపూర్వకమైన... సహృద్భావమైన వాతావరణం నాడు ఉండేదని చెప్పారు. అందుకు అనుగుణంగా సామాజికంగా అంశాలను చర్చించడంలోనూ భావ వ్యక్తీకరణకు గౌరవం ఉండేదని చెప్పారు. యువత



కోర్టును ప్రారంభిస్తున్న సిఎం జగన్

# న్యాయవ్యవస్థకు పూర్తి సహకారం: సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** న్యాయవ్యవస్థకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. న్యాయ వ్యవస్థకు చెందిన ప్రతి విషయంలో చేయూతను అందించేందుకు ప్రభుత్వం అన్ని వేళల్లోను సిద్ధంగా ఉంటుందన్నారు. విజయవాడలో నూతన జిల్లాల కోర్టు భవనాలు ప్రారంభ ఉత్సవ కార్యక్రమంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణతో కలిసి సిఎం జగన్ పాల్గొన్నారు. ఆయనతో కలిసి కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో 2013లో జస్టిస్ ఎన్వీ రమణ చేతులమీదుగా న్యాయస్థానాల సముదాయానికి భూమి పూజ జరిగిందన్నారు. నిర్మాణాల ప్రారంభోత్సవం కుడా ఆయన చేతుల మీదనే జరిగిందన్నారు. ఇది చరిత్రలో గుర్తుండి పోయే ఘట్టమన్నారు. మన తెలుగు గడ్డ మీద పుట్టిన బిడ్డ జస్టిస్ ఎన్వీరమణ ఒక ఉన్నత న్యాయమూర్తి స్థానంలో ఉండటం అందరికి ఆనందంకలిగించే విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీరమణ విజయవాడలో న్యాయస్థానాల భవనాల సముదాయానికి శంకుస్థాపనచేయడం, తిరిగి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వాటిని ప్రారంభించడం సంతోషించదగిన విషయంఅన్నారు. వ్యవస్థకు మంచి చేయాలనే ఉన్నత ఉద్దే శాలు కలిగిన జస్టిస్ ఎన్వీరమణ సాధారణ రైతు కుటుంబం నుంచి శ్రమపడి ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు.

విజయవాడలోనే ఎన్వీరమణ న్యాయవాది వృత్తిని ప్రారంభించారన్నారు. న్యాయ వ్యవస్థ పట్ల తమకు అపారగౌరవం ఉందన్నారు. న్యాయ వ్యవస్థకు ప్రభుత్వపరంగా ఎప్పుడు సహకారాన్ని అందిస్తామన్నారు. సిఎం జగన్ ఈ కార్యక్రమంలో న్యాయస్థానాల భవనాల్లో కొన్నింటిని ప్రారంభించారు. సిఎం జగన్ కోర్టుభవనాల సముదాయం ప్రారంభం సందర్భంగా బెజవాడ న్యాయవాదుల సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.

## కొత్తకేసులకంటే రికవరీలే ఎక్కువ

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** భారత్‌లోకరోనా కేసులు తగ్గుతున్నాయి. గడచిన 24 గంటల్లో 13,272 మందికి కరోనాసోకి 36 మంది చనిపోయారు. రికవరీలు కొత్తకేసులకంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. 13,900 మంది గత ఒక్క రోజులోనే కోలుకున్నారని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. క్రియాశీలకేసులు కూడా 664వరకూ తగ్గి మొత్తం 1,01,166 మాత్రమే క్రియాశీలకేసులున్నట్లు తేలింది. ఇక మొత్తంకేసులు 4,43,27,890కి చేరుకోగా మరణాలు 5,27,289కి పెరిగాయి. ఐదారురాష్ట్రాల్లో అయితే వెయ్యినుంచి 1500కిపైగా కేసులునమోదయినట్లు కేంద్రం గుర్తించింది. మహారాష్ట్రలో 2285 కేసులునమోదయి ఐదుగురుచనిపోయారు. కేరళలో 1093 కేసులునమోదయి ఆరుగురుచనిపోయారు.

కర్ణాటకలో 1573 కేసులు వెలుగులోకిరాగా ముగ్గురుచనిపోయారు. తమిళనాడులో 639మందికి సోకితే ఉత్తరప్రదేశ్‌లో 866 మందికిసోకింది. పశ్చిమబెంగాల్‌లో 400కేసులు నమోదయ్యాయి. దేశరాజధాని ఢిల్లీలో 1417 మందికి కరోనాసోకి ముగ్గురుచనిపోయారు. రాజస్థాన్‌లో 748మందికిసోకితే గుజరాత్‌లో 374కి పెరిగాయి. ఢిల్లీకి పొరుగుననే ఉన్న హర్యానాలో 872 కేసులు వెలుగులోకి వచ్చినట్లు కేంద్రం వెల్లడించింది.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:20/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 552347
2nd Prize Rs.7000/- 78348
3rd Prize Rs.3500/-
12686 22962 38399 44542 65775
71058 73597 91016 95746 99737
4th Prize Rs.200/-
0386 1966 3044 3103 3441 6269 6918
6936 8322 8675
5th Prize Rs.100/-
0893 1021 5185 5508 5570 5575 7288
8532 8890 9261
6th Prize Rs.50/-
0190 1551 3067 4889 5878 6862 9334
0274 1641 3152 4923 5886 6910 9342
0278 1800 3217 5016 5914 7145 9431
0288 1816 3437 5021 5958 7166 9516
0312 1926 3521 5028 6116 7229 9575
0428 2112 3780 5053 6179 7253 9746
0485 2153 3783 5106 6282 7254 9775
0514 2236 3814 5129 6341 7623 9778
0678 2257 3955 5237 6410 7657 9836
0734 2304 4341 5415 6494 7739 9886
0840 2314 4347 5487 6560 7837
0879 2363 4379 5638 6568 7856
1405 2649 4678 5776 6583 8021
1433 2822 4681 5796 6672 8130
1478 2899 4872 5848 6755 8444

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 275286
2nd Prize Rs.7000/- 79948
3rd Prize Rs.3500/-
06148 07640 12457 18635 24925
27139 32005 48415 68250 98099
4th Prize Rs.200/-
0001 2210 2364 2838 3263 3663 5140
5708 6110 9313
5th Prize Rs.100/-
2190 3274 4761 5348 7394 7435 7871
8734 8930 9288
6th Prize Rs.50/-
0016 1917 3335 4679 5890 7495 9013
0022 1970 3533 4754 5896 7612 9060
0032 2230 3700 4896 6311 7781 9271
0302 2303 3947 4987 6347 7918 9276
0490 2350 4027 5150 6409 7930 9506
0493 2555 4199 5261 6467 8010 9540
0546 2877 4251 5269 6506 8114 9594
0905 2892 4270 5270 6527 8124 9716
0972 2943 4308 5281 6730 8196 9834
1074 3009 4318 5379 6836 8211 9996
1422 3040 4332 5428 6837 8268
1440 3042 4367 5704 6868 8269
1694 3122 4397 5719 6939 8366
1702 3230 4428 5804 6977 8746
1713 3279 4598 5888 7038 8789

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:20/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 682571
2nd Prize Rs.7000/- 27988
3rd Prize Rs.3500/-
02268 07653 31644 44837 44986
63067 64347 69511 84913 87376
4th Prize Rs.200/-
0065 2043 2149 3241 3681 5114 7086
7206 8133 9388
5th Prize Rs.100/-
4058 4999 6474 7097 7735 7742 8087
9069 9286 9430
6th Prize Rs.50/-
0014 1253 2687 4619 6093 7501 9059
0095 1437 2717 4635 6122 7512 9219
0468 1469 2786 4700 6343 7523 9642
0570 1503 2903 4759 6344 7655 9667
0593 1528 3355 5069 6451 7955 9695
0741 1568 3364 5132 6575 7973 9741
0809 1687 3484 5263 6677 8134 9753
0863 1753 3705 5313 6752 8173 9849
0964 1830 3927 5492 6955 8322 9893
0989 1870 3962 5686 6985 8332 9899
1059 1893 3988 5767 7052 8409
1136 2085 4138 5818 7122 8775
1165 2102 4277 5852 7149 8785
1170 2172 4283 5978 7288 8845
1226 2253 4294 5991 7486 9035

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 468139
2nd Prize Rs.7000/- 64763
3rd Prize Rs.3500/-
18248 26585 34653 36176 39556
71285 88489 91561 95093 97889
4th Prize Rs.200/-
1560 2325 2425 2840 3451 4625 5056
5365 7961 9596
5th Prize Rs.100/-
0460 3644 4231 4619 6559 7309 7747
8915 9604 9665
6th Prize Rs.50/-
0178 1751 3435 4550 6130 7914 8974
0217 1777 3456 4561 6225 7971 9040
0361 1786 3523 4632 6283 8147 9139
0480 1884 3535 4806 6374 8151 9210
0503 1933 3586 4855 6434 8155 9297
0587 2047 3651 4875 6773 8207 9342
0596 2276 3774 4942 6915 8250 9365
0678 2566 3894 5086 7068 8341 9590
0705 2672 3928 5137 7074 8348 9630
0982 2716 3964 5407 7470 8653 9785
1063 2857 4081 5616 7544 8669
1140 3133 4149 5629 7606 8704
1473 3201 4404 5792 7825 8795
1555 3336 4417 5825 7843 8895
1587 3344 4548 5961 7873 8906

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:20/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 728683
2nd Prize Rs.7000/- 30960
3rd Prize Rs.3500/-
00940 02805 08350 23617 49573
51973 62001 62858 86500 91585
4th Prize Rs.200/-
0913 1851 2824 3429 4226 5730 6404
6525 7095 9624
5th Prize Rs.100/-
0337 3360 4018 5747 6205 6799 7293
7326 8230 8423
6th Prize Rs.50/-
0266 1639 2918 5079 6365 8074 9221
0421 1675 2941 5307 6516 8075 9318
0460 1695 3075 5322 6758 8093 9357
0657 1795 3130 5357 6880 8122 9404
0815 1835 3221 5648 6940 8125 9534
0941 2043 3287 5703 7108 8128 9592
0945 2111 3291 5855 7227 8282 9599
1170 2160 3347 5870 7231 8405 9674
1179 2188 3812 5938 7267 8469 9834
1206 2227 4093 6013 7292 8640 9921
1302 2356 4327 6048 7725 8776
1482 2438 4617 6062 7898 8778
1538 2540 4671 6248 7944 8894
1539 2574 4781 6281 8003 8899
1599 2659 4815 6306 8033 9097

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 185624
2nd Prize Rs.7000/- 99700
3rd Prize Rs.3500/-
02028 12470 17933 44310 52156
56559 57030 73346 74906 85441
4th Prize Rs.200/-
1076 1375 1402 1462 2801 3492 4226
7291 8233 8779
5th Prize Rs.100/-
0398 0429 0857 5038 5047 7216 8326
8732 8803 9371
6th Prize Rs.50/-
0007 1550 3170 4536 5667 6705 8937
0021 1683 3248 4652 5779 6764 8951
0233 1838 3260 4787 5871 6801 8999
0364 1917 3271 4806 5926 6990 9211
0444 2103 3459 4826 5966 7051 9250
0465 2201 3514 5024 6039 7196 9616
0648 2339 3823 5099 6045 7238 9890
0698 2397 3907 5147 6052 7251 9934
1077 2569 3948 5158 6116 7438 9961
1102 2689 4032 5286 6256 7778 9964
1161 2752 4045 5364 6293 7911
1258 2791 4302 5372 6346 8035
1322 2986 4307 5596 6587 8062
1405 2996 4330 5601 6602 8391
1498 3003 4429 5656 6610 8692

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:20/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 917668
2nd Prize Rs.7000/- 22898
3rd Prize Rs.3500/-
14669 29173 30668 35527 38297
44223 51690 75069 81685 84037
4th Prize Rs.200/-
0744 2215 3113 3468 3855 3864 4510
4814 4975 5794
5th Prize Rs.100/-
0495 1542 1547 2927 3475 5227 5720
6214 9369 9892
6th Prize Rs.50/-
0018 1326 3394 5397 6550 7405 9207
0201 1346 3449 5437 6583 7548 9242
0216 1628 3639 5560 6655 7709 9250
0300 1651 3674 5612 6664 7727 9385
0309 1667 3684 5688 6788 7789 9465
0329 1693 3695 5704 6823 7917 9492
0394 1727 3974 5723 6936 8163 9615
0416 1900 4209 5884 6946 8336 9645
0463 2271 4214 5957 6986 8443 9728
0584 2495 4274 5996 7016 8451 9742
0620 2501 4338 5997 7169 8646
0688 2557 4394 6009 7170 8787
0805 2608 5154 6165 7243 9085
0850 2802 5317 6255 7258 9095
0893 3160 5357 6302 7395 9114

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 922525
2nd Prize Rs.7000/- 55360
3rd Prize Rs.3500/-
02376 06139 12228 30867 33836
58132 60098 66614 71449 93950
4th Prize Rs.200/-
1589 5332 5578 5898 6052 6366 8195
9369 9736 9925
5th Prize Rs.100/-
0930 3339 3756 4779 6876 7215 8466
8476 8499 9272
6th Prize Rs.50/-
0222 1627 3380 4826 5475 7266 8561
0278 1646 3438 4849 5625 7369 8693
0280 1757 3441 5105 5701 7465 8729
0596 1829 3503 5113 5860 7536 8771
0814 2038 3559 5132 5977 7742 9176
0817 2174 3747 5145 6021 7779 9222
0827 2187 3777 5188 6079 7880 9645
0841 2393 4026 5190 6122 7953 9693
0865 2483 4037 5213 6427 7982 9741
0894 2578 4082 5267 6479 8059 9798
1290 2881 4119 5279 6582 8072
1291 2958 4135 5294 6637 8102
1326 3036 4723 5394 6766 8189
1385 3074 4726 5424 7165 8324
1498 3188 4770 5452 7177 8340

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:20/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 445467
2nd Prize Rs.7000/- 68994
3rd Prize Rs.3500/-
00823 01056 08670 08989 23023
31243 46649 89188 92775 93200
4th Prize Rs.200/-
1294 3130 4106 4494 5658 5900 6113
7343 8257 8714
5th Prize Rs.100/-
2085 2575 2776 4564 4996 5837 6689
7610 7710 9326
6th Prize Rs.50/-
0017 1500 2711 3466 5211 6683 9294
0368 1672 2716 3544 5496 7033 9423
0631 1742 2803 3712 5644 7427 9466
0723 1824 2838 3999 5676 7759 9472
0738 1827 2986 4059 5680 7851 9516
0751 1868 3040 4187 5832 8056 9610
0756 2046 3058 4275 5919 8108 9654
0839 2054 3085 4356 6079 8480 9883
1011 2255 3129 4387 6274 8564 9894
1118 2419 3223 4446 6356 8806 9902
1152 2420 3231 4559 6446 8828
1241 2446 3297 4628 6535 9014
1343 2630 3340 4630 6538 9205
1357 2667 3383 4861 6551 9208
1369 2700 3402 4934 6637 9287

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 148754
2nd Prize Rs.7000/- 32808
3rd Prize Rs.3500/-
02899 22339 24140 24415 42510
52507 68765 76641 90753 99180
4th Prize Rs.200/-
0677 2104 3287 4477 4966 5278 5939
6192 9158 9210
5th Prize Rs.100/-
0048 0077 0460 1426 2639 3445 4559
5470 5584 9389
6th Prize Rs.50/-
0088 2743 3996 5162 6148 7798 8958
0193 2749 3997 5219 6166 7918 9060
0244 2812 4053 5375 6190 7981 9185
0375 2944 4072 5445 6261 8145 9213
0866 2958 4081 5497 6454 8164 9409
1487 3074 4113 5514 6487 8222 9496
1665 3344 4137 5549 6517 8225 9698
1689 3367 4162 5651 6520 8493 9823
2020 3383 4390 5676 6832 8522 9958
2073 3430 4416 5799 6996 8569 9970
2081 3467 4777 5807 7069 8570
2106 3468 4783 5977 7428 8644
2400 3679 4872 6014 7446 8755
2446 3879 5016 6030 7535 8841
2499 3948 5123 6051 7579 8876

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:20/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 843303
2nd Prize Rs.7000/- 54148
3rd Prize Rs.3500/-
19713 21247 32538 43531 54747
65217 65958 76256 87768 98725
4th Prize Rs.200/-
1916 3488 4056 4261 4418 5680 6148
7315 8954 9273
5th Prize Rs.100/-
0466 2954 3412 4063 5207 5385 5505
5832 6443 7796
6th Prize Rs.50/-
0499 2197 4113 5649 7290 8222 9494
0630 2342 4239 5748 7324 8238 9511
0640 2415 4354 6116 7364 8278 9534
0801 2426 4400 6123 7401 8407 9572
0827 2481 4537 6229 7402 8602 9637
0882 2919 4701 6280 7436 8694 9639
1125 2980 4707 6372 7609 8783 9641
1160 2999 4734 6468 7727 8795 9860
1317 3026 4770 6806 7896 8908 9922
1472 3182 5062 6863 7912 8944 9973
1766 3260 5231 6951 7961 9011
1824 3276 5251 7068 7995 9019
2012 3592 5396 7124 8019 9102
2174 3879 5501 7181 8047 9199
2183 3914 5643 7247 8207 9484

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 218249
2nd Prize Rs.7000/- 64584
3rd Prize Rs.3500/-
18621 29797 31932 42716 53632
64322 75105 75574 86530 97240
4th Prize Rs.200/-
0189 0428 1839 2027 2344 5982 7380
7581 8288 9609
5th Prize Rs.100/-
2106 3121 3183 3226 4313 4401 5581
5977 7592 8689
6th Prize Rs.50/-
0053 1952 3531 4614 6047 7583 9178
0068 1975 3558 4663 6056 8168 9377
0252 2143 3665 4800 6176 8301 9414
0775 2170 3776 4858 6234 8486 9428
0782 2193 3831 5006 6257 8514 9538
0853 2302 3842 5019 6329 8617 9567
0875 2335 3903 5041 6538 8641 9633
1198 2383 3919 5155 6714 8662 9722
1248 2776 3924 5169 6836 8663 9833
1299 2933 4024 5283 6919 8742 9864
1405 2962 4051 5310 6939 8750
1464 3052 4078 5450 6945 8786
1490 3363 4413 5586 7132 8828
1530 3383 4432 5885 7163 8845
1805 3486 4468 5979 7544 8957

# రహదార్ల నిర్మాణం

≫ నిర్మాణానికి పర్యాటక శాఖ ప్రతిపాదనలు పంపించినట్లు వివరించారు. రాష్ట్రంలో వివిధ కీలక రహదారుల్లో వంతెనల నిర్మాణానికి సహకరించాలని కోరారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దశలో రవాణా వ్యవస్థ అత్యంత పటిష్టంగా, . విస్తృతంగా ఉండాల్సిన అవసరం ఉందని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు. బెంగళూరు, కడప, విజయవాడను కలుపుతూ కొత్తగా జాతీయ రహదారి ఏర్పాటవుతోంది. జిల్లాలో 75 కి.మీ మేర విస్తరించనున్న ఈ రహదారిపై 120 కిలోమీటర్ల వేగంతో వాహనాలు ప్రయాణించేలా నిర్మించనున్నారు. దీంతో ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా సుఖవంతంగా సాగేలా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. బ్రౌన్‌ఫీల్డ్ అప్‌గ్రేడ్ - 73 కి.మీ. బెంగళూరు ఎన్-44 నుంచి కొడికొండ వరకు, గ్రీల్ విభాగం - 344 కి.మీ. కొడికొండ నుంచి ముప్పవరం వరకు, బ్రౌన్‌ఫీల్డ్ అప్‌గ్రేడ్ 113 కి.మీ. ఎన్‌హెచ్-16 నుంచి విజయవాడ వరకు, రహదారి వరుసలు-4, రహదారి వెడల్పు 90 మీటర్లు, వేగ పరిమితి - 120కి.మీ. జిల్లాలోని ఎనిమిది మండలాల మీదుగా 75 కిలోమీటర్ల మేర గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే విస్తరించనుంది. చిలమత్తూరు మండలం కోడూరు వద్ద ఎన్‌హెచ్-44 వద్ద మొదలై చాగిలేరు, గోరంట్ల మండలంలోని బూదిలి, జక్కసముద్రం, పుట్టపర్తి మండలంలోని అమగొండపాళ్యం, సాతర్లపల్లి, ఓడిచెరువు మండలం కొండకమర్ల, నల్లమాడ మండలం వేళ్లమద్ది, కదిరి మండలంలోని పట్నం, తలుపుల మండలంలోని లక్కసముద్రం, ముదిగుబ్బ మండలంలోని దేవరగుడి వరకు రోడ్డు నిర్మాణం జరగనుంది. జాతీయ రహదారి నిర్మాణానికి 90 మీటర్ల వెడల్పున భూమిని సేకరించనున్నారు. వాహనాల స్పీడ్, భద్రతా ప్రమాణాల మేరకు.. మూడు జిల్లాల్లో కేవలం 13చోట్ల మాత్రమే రహదారిలోకి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు అవకాశం కల్పిస్తూ రూపకల్పన చేశారు. విజయవాడ - బెంగుళూరు జాతీయ రహదారికి సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) రూపకల్పనలో ఉన్నామని అధికారులు తెలిపారు. త్వరలోనే భూసేకరణ పూర్తవుతుంది. శ్రీసత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు, గోరంట్ల, ఓడి చెరువు, నల్లమాడ, ముదిగుబ్బ, కదిరి మండలాల్లో సాగే గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం భూసేకరణకు సంబంధించి అధికారులు మార్కింగ్ చేస్తున్నారు. జిల్లాలో మొత్తంగా 2 వేల ఎకరాలు సేకరించనున్నారు. కోడూరు నుంచి రహదారి ప్రారంభం. అవురతుంది. చిలమత్తూరు మండలం కోడూరు వద్ద బెంగుళూరు - హైదరాబాద్ జాతీయ రహదారి-44 నుంచి నాలుగు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే మొదలవుతుంది. అక్కడి నుంచి వైఎస్సార్ జిల్లా పులివెందుల సమీపంలోని వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల, కమలాపురం, మైదుకూరు, పోరుమామిళ్ల, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారాంపురం, ప్రకాశం జిల్లా సిఎస్‌పురం మీదుగా పామూరు, కనిగిరి, చీమకుర్తి, పెద్ద ఉయ్యాలవాడ, బొద్దికూరపాడు, నాగంబొట్ల పాలెం, కంకుపాడు, అద్దంకి, ముప్పవరం వరకు రోడ్డు నిర్మాణం సాగనుందిఈ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగాలంటే భూసేకరణ సకాలంలో పూర్తి కావాలన్నారు. వీటిపై కలెక్టర్లు దృష్టి పెట్టాలనా న్నరు. వీటి వలన ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

# సర్కార్‌కు తెలియదా?

≫ కౌలు రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. 5 కోట్ల రూపాయలు సొంత నిధులతో కౌలు రైతుల కుటుంబాలకు లక్ష రూపాయలు వంతున ఆర్థిక సాయం ఇవ్వడం జరుగుతుందన్నారు. అల్లసాని పెద్దన చెప్పిన విధంగా ఆది భిక్షువుకే అన్నం పెట్టేంత శక్తి ఉన్న రైతుకే నేడు కష్టాలు తప్పని పరిస్థితి ఏర్పడిందని, ఇంతటి దురదృష్టకరమైన పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే వారికి భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం ఇంత వరకూ ఆదుకోకపోవడం దురదృష్టకరం అని, కేవలం కుర్చీ కోసం ప్రాకులాడే నాయకులు ఎవరైనా ఉన్నారా అంటే అది ఒక్క జగన్‌మోహన్ రెడ్డే అన్నారు. మొండిగా వ్యవహరిస్తూ ఆధిపత్య ధోరణితో ముందుకు సాగుతున్నారే తప్ప, ఉపాధి కల్పన, పారిశ్రామిక అభివృద్ధి లాంటి వాటిపై దృష్టి పెట్టడం లేదన్నారు. అన్నం పెట్టే రైతుకు కుల, మతం ఉండవని, తన జీవితంలో కులం, మతం అనేవి తెలియవని, నేను పెరగడం కూడా అలాగే పెరిగానన్నారు. వైఎస్సార్సీలో ఉన్న రెడ్డి సామాజిక వర్గమే తన బలగం, బలం అని, కౌలు రైతుల్లో ఎంతో మంది రెడ్డి కులస్తులు లేకపోలేదన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. వైఎస్సార్సీలో మద్యం ఏరులై పారిందని, మద్యపాన నిషేధం ఎక్కడ చేశారో చూపించాలన్నారు. 2009 లో చిరంజీవి పార్టీని విలీనం చేయకుండా ఉండి ఉంటే ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉండే పరిస్థితి వచ్చేదేమో అని ఆయన అన్నారు. చిరంజీవిని కూడా తన గుప్పిట్లో పెట్టుకొని రెండు రాష్ట్రాల్లో ముఖ్య నేతగా ఎదిగి నేడు సిఎం అయ్యే అవకాశాలున్న చిరంజీవి చేత కూడా దండం పెట్టించుకొని తన ఆధిపత్యాన్ని చూపడం ఎంత వరకు సమంజసం అన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో అనేక మంది పేదవారు ఉన్నారని, వారందరికీ న్యాయం జరగాలని, అన్ని వర్గాలు తమ వెంట ఉన్నాయని వారన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టి 9 నెలల్లో ముందడుగు వేసి తన స్థానాన్ని సంపాదించుకోవడమే గాక ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, అలాంటి రాజకీయాలు నేడు లేవని, ఆధిపత్య రాజకీయాలకు, కుటుంబ రాజకీయాలకు చెక్ పెట్టే పని తప్పకుండా చేస్తానన్నారు. ఎంపీలు గెలిపించుకొని ఆంధ్రాకు ప్రత్యేక హోదా తెచ్చి కేంద్రం మెడలు వంచుతానని చెప్పిన జగన్‌మోహన్ రెడ్డి ఎవరి మెడలు వంచుతున్నారో కనపడుతుందన్నారు. సొంత బాబాయ్ చనిపోతే ఇంత వరకూ హంతకులను పట్టుకోలేని నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. కోడి కత్తి విషయంలో ఏపీ పోలీసులను నమ్మం, సీబీఐ చేత విచారణ జరిపించాలన్న నేత ఈ రోజు అదే పోలీసుల చేత పని చేయించుకోవడం లేదా అన్నారు. కులాలు, మతాలు పక్కన పెట్టి అభివృద్ధి కోసం పాటుపడుతామని, తనకు ఒక అవకాశం ఇస్తే ప్రజల్లో చెరగని ముద్ర వేసుకోవడమే గాక ప్రజా సమస్యలపై సుధీర్ఘంగా పోరాటం చేయడంతో పాటు అభివృద్ధిపథంలో నడిపిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాల్లో మృతిచెందిన 175 కౌలు రైతు కుటుంబాలకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నేత మనోహర్ మాట్లాడుతూ బలవన్మరణానికి పాల్పడి మృతిచెందిన కౌలు రైతు కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం జనసేన అందిస్తుందని, ప్రభుత్వం 7 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించదు, ఇచ్చేవారిని అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం అని మనోహర్ మండిపడ్డారు.

## తెలంగాణలో కొత్తగా 357 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి.హైదరాబాద్, ఆగస్టు 20:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 357కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,31,622పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.

రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111వరకు చేరింది. ఒక్క రోజులో 24,399 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,71,60,912 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,24,800మంది కోలుకోగా (99.18 శాతం) శనివారం 440 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసులసంఖ్య 2711కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 165 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

### వారం - వర్జ్యం

**21-8-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
దశమి తె.3-27; రోహిణి ఉ.6-19
వర్జ్యం మ.12-27 ల 2-12
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

### వార్తాఫలం

**మేషం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**వృషభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** చిరకాల కోరిక తీరుతుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సింహం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**కన్య:** గతంలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభిస్తారు. వాహన యోగం.

**తుల:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది.

**వృశ్చికం:** సాహస నిర్ణయాలు అమలు. ఉద్యోగస్తులకు పదోన్నతి/స్థాన చలనం.

**ధనుస్సు:** తీర్థ యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** ఎదురు చూస్తున్న శుభ సమాచారం అందుకుంటారు. గృహ యోగం.

**కుంభం:** అకారణంగా ఆందోళన చెందుతారు. సంయమనం పాటించండి.

**మీనం:** సామాన్యంగా ఉంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు. చర్చలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణకు

# బార్ అసోషియేషన్ ఘన సత్కారం



నందిగామ (విజయవాడ)ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణకు విజయవాడ విమానాశ్రయంలో నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. జస్టిస్ రమణకు నందిగామ అడిషినల్ జిల్లా కోర్టుతోను, ఇతర సివిల్‌కోర్టుల న్యాయవాదులతో అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. ఆయన స్వగ్రామం పొన్నవరం నందిగామ నియోజకవర్గంలో ఉండటంతో ఈ ప్రాంత న్యాయవాదులను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి హోదాలో ఉన్నప్పటికి ఎన్వీ రమణ చనువుగా పలకరిస్తుంటారు. ఈ నెలలో పదవి విరమణ చేస్తున్న సందర్భంగా జస్టిస్ ఎన్వీరమణకు తొలి సత్కారం చేయాలనే ఉద్దేశంతో వచ్చిన తన స్వప్రాంత న్యాయవాదులకు ఆయన ధన్యవాదాలు

## బావిలో దూకి తల్లి బిడ్డలు మృతి

### ఒకేసారి ముగ్గురు మృత్యుఒడిలోకి

గుర్రంకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త : అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం టి.రాచపల్లి పంచాయతీ దిగువ బురుజుపల్లెకు చెందిన లావణ్య తన ఇద్దరు బిడ్డలు పరమేష్ (4), మౌనిక (3)తో బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఒకేసారి ముగ్గురు మృత్యువాత పడడం ఘటన ఎన్నో అనుమానాలకు దారితీస్తోంది. గుర్రంకొండ మండలం దిగువ బురుజుపల్లికి చెందిన ప్రతాప్‌రెడ్డి ఓబులేశ్వరి దంపతుల కుమార్తె లావణ్యకు పీలేరు మండలం జాండ్ల పంచాయతీ దిగువ పల్లెకు చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డితో 2016లో వివాహం జరిగింది. సుబ్రహ్మణ్యం రెడ్డి తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 16వ తేది లావణ్య తాత కర్మక్రియలకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో తన భార్య పిల్లలను తీసుకెళ్ళాలని ప్రయత్నించాడు. అందుకు లావణ్య నిరాకరించింది. కనీసం పిల్లల్ని తీసుకెళ్ళటానికి కూడా భార్య నిరాకరించింది. ఈ నేపథ్యంలో లావణ్య తమ ఇద్దరు పిల్లల్ని వెంట పెట్టుకొని ఎవరూ లేని సమయంలో వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలుస్తోంది. మృతురాలి తల్లి ఓబులేశ్వరి పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు ఘటనా స్థలం చేరుకొన్న గుర్రంకొండ పోలీసులు, ఫైర్ సిబ్బంది గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను బైటికి తీసి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గుర్రంకొండ మండలం దిగువ బురుజు పల్లిలో ముగ్గురు మృతి చెందిన ఘటన చోటు చేసుకోవడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## గుంటూరు న్యాయవాదికి ఆచార్య నాగార్జున వర్సిటీ పిహెచ్‌డి ప్రదానం



గుంటూరు,ఆగస్టు 20, ప్రభాతవార్త: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 37,38 స్నాతకోత్సవం సందర్భంగా పలువురికి పిహెచ్‌డిలు ప్రదానం చేశారు. వీరిలో గుంటూరు న్యాయవాదికి తెలుగులో పిహెచ్‌డి అందజేశారు.. గుంటూరుకు చెందిన చొప్పరపు శ్రీనివాసరావుకు శనివారం ఆచార్య నాగార్జన వర్సిటీ విసి పట్టేటి రాజశేఖర్ పిహెచ్‌డి పట్టా ప్రదానం చేశారు.. చొప్పరపు శ్రీనివాసరావు ' హాస్యబ్రహ్మ శంకర్ నారాయణ జీవితం రచన విన్యాసాలు' అంశంపై పరిశోధన చేశారు. ధరణికోటలోని ఆర్‌విఐఎన్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన డాక్టర్ చింతపల్లి సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ పరిశోధన చేశారు.. హాస్య అవధాని, జర్నలిస్టు అయిన శంకర నారాయణ వివిధ పత్రికల్లో రాసిన ఫన్‌గన్, పన్‌పరాగ్, పూనకం, తదితర కాలమ్స్ మీద ప్రధానంగా పరిశోధన సాగటం విశేషం.. తెలుగు భాషపై శంకర నారాయణ పై ప్రత్యేక అభిమానంతో ఈ పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టా పొందటం తనకు చాలా సంతోషానిచ్చిందని శ్రీనివాసరావు అన్నారు.. ఇదిలాఉండగా, ఇప్పటికే శ్రీనివాసరావు తెలుగు, న్యాయ శాస్త్రాలతో సహా ఏడు సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీలు అందుకున్నారు.

## టిటిడికి రూ.3లక్షల వెండి బిందె విరాళం



తిరుమల,ఆగస్టు 20ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల బాలాజీనగర్‌కు చెందిన కర్రె శ్రీనివాసులు దంపతులు 3లక్షలు రూపాయలు విలువైన వెండిబిందెను టిటిడికి విరాళంగా అందజేశారు. గోకులాష్టమి సందర్భంగా శ్రీవారికి నవనీతం తీసుకెళ్ళేలా శ్రీవారి నామంతో తయారుచేసిన ఈ బిందెను అన్నదానం డిప్యూటీ ఇఓ పద్మావతికి అందజేశారు. ప్రతిరోజూ సుప్రభాతసేవ సమయంలో తిరుమలలోని ఎస్వీ గోశాల నుంచి పవిత్రంగా, భక్తితో దేశవాళీ గోవుల నుంచి సేకరించిన పాలతో తయారుచేసిన స్వచ్ఛమైన వెన్నను ఆలయానికి చేర్చుతుండటం తెలిసిందే. ఈ పవిత్ర నవనీతం కార్యక్రమానికి అవసరమైన వెండిబిందెను టిటిడికి అందజేశారు.



ఎమ్మెల్యే కి మద్దతుగా శనివారం తెల్లవారుజామున ధర్నా చేస్తున్న తాడికొండ నియోజకవర్గ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు

## రాజీనామా బాటలో రాజధాని ఎమ్మెల్యే, శ్రీదేవిని బుజ్జగిస్తున్న మంత్రులు, పార్టీ పెద్దలు

### ఆమెకు అండగా స్థానిక ప్రజాప్రతినిధులు రాజీనామాకు సిద్ధం

సచివాలయం, ఆగస్టు 20, ప్రభాతవార్త : రాజీమానా బాటలో రాజధాని ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక పార్టీ నాయకులతో సమావేశం సందర్భంగా అభిప్రాయం తెలిపారు. దీనికి సంబంధించి శుక్రవారం తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్తగా వైసీపీ రాష్ట్ర పార్టీ డొక్కా మాణిక్యవర ప్రసాద్‌ను నియమిస్తూ పార్టీ కార్యాలయం లకు ఉత్తర్వులు పంపారు. ఈ విషయం తెలిసిన కొన్ని గంటల వ్యవధిలోనే తాడికొండ నియోజకవర్గ పరిధిలోని గ్రామపార్టీ, మండల పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవితో కలిసి వైసీపీ జిల్లా బాధ్యురాలు మేకతోటి సుచరితను కలసి పార్టీ తీరుపై నిరసన గళం విప్పారు. దీంతో పార్టీ పెద్దలతో మాట్లాడతానని ఇప్పుడు ఎవరూ అందు బాటులోకి రాలేదని వారిని శాంతిం పచేసి దాదాపు శనివారం తెల్లవారు జాము వరకు కార్యకర్తలు వేచివున్నారు. శనివారం అన్ని పత్రికల్లో డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను తాడికొండ వైసీపీ అదనపు సమన వ్యయకర్తగా నియమించినట్లు ప్రచు రితం కావడం జరిగింది. ఈ విషయంపై నియోజకవర్గ పరిధిలోని 4మండలాలకు సంబంధించిన పార్టీ అధ్యక్షులు, జెడ్పిటీసీలు, ఎంపిటిసీలు, సర్పంచులు, యార్డు డైరెక్టర్లు, అందరూ కలసి ఉండవల్లి అండగా పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామా పత్రాలపై సంతకాలు చేసి ఎమ్మెల్యే శ్రీదేవికి అందించారు. విషయం తెలిసిన పార్టీ పెద్దలు మోపిదేవి వెంకటరమణ, ఉమ్మారెడ్డి వెంక టేశ్వర్లు, మంత్రులు ఆదిమూలపు సురేష్, జోగి రమేష్‌లు ఫోన్‌లో మాట్లాడి తొందర పాటు నిర్ణయం తీసుకోవద్దని చెప్పినట్లు సమాచారం! రాష్ట్రంలో 151మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉండగా ఇంకా రెండేళ్ళు ఎన్నికలకు సమయం ఉన్నప్పటికీ తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని అవమానించేలా ఒక మహిళా ఎమ్మెల్యేను కించపరుస్తూ రాష్ట్ర పార్టీ అధిష్టానం ఈ నిర్ణయం సరి కాదంటూ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఛిన్నాభిన్నం

### ఎంపి రమేష్

శ్రీకాళహస్తి, ఆగస్టు 20 ప్రభాతవార్త: వర్షాలు బాగా కురుస్తున్నాయి. రైతులకు పంటలు సమృద్ధిగా పండుతున్నాయి. ఆదాయ మార్గాలు బాగున్నాయి కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళన కల్గిస్తుందని రాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్ ఆవేదన వ్యక్తం చేసారు. శనివారం ఆయన కుటుంబసభ్యులతో కలసి స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను తిరుపతి జిల్లాలోని పుణ్యక్షేత్రాలైన తిరుమలేశుని, శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నానన్నారు. నేడు వర్షాలుసమృద్ధిగా కురుస్తున్నాయని వివరించారు. దాంతో ప్రజల జీవనం స్థిమితంగా ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఆర్థిక పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. ఇలా అయితే అభివృద్ధి ఎలా సాధ్యమౌతుందని సిఎంరమేష్ ప్రశ్నించారు. ఇక దేవుడు కాపాడాలని స్వయంభువును కోరుకున్నానని వివరించారు. ఇక రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత దేవునిదే అన్నారు. బండి సంజయ్ అంశాన్ని గురించి ప్రశ్నించగా తాను ఇక్కడకు భక్తి భావంతో వచ్చాను కాబట్టి రాజకీయం ఇతర అంశాలు మాటాడనన్నారు. ఘనస్వాగతం: సిఎం రమేష్ కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి రాగా పరిపాలనా భవనం వద్ద బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ సారథ్యంలో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనాలకు ఏర్పాట్లు చేసారు. ఆయనతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు కాసరం రమేష్, కార్యదర్శి కిషోర్‌ల సారథ్యంలో ఏర్పాట్లు చేసారు. కాగా ఆయనను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి కలసి దారుశిల్పాన్ని బహూకరించారు. కాగా దేవస్థానం అతిథి గృహంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మవార్ల చిత్రపటాల్ని అందించారు. మాజీ తొట్టంబేడు మార్కెటింగ్ కమిటి ఛైర్మెన్ జయచంద్ర నాయుడు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

# గోవిందుని చెంత అమాత్యుల బ్రేక్ దర్శనాల గోల!



### - టిటిడి అధికారులకు తలనొప్పి వ్యవహారం

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: ఎవరు ఏమనుకుంటే మాకేంటీ...మా పని మాది"అనే చందంగా ఆంధ్రప్రదేశ్‌లో కొందరు మంత్రులు ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై శ్రీవారి చెంత విఐపి బ్రేక్‌దర్శనాల వివాదం రోజురోజుకూ పెద్ద దుమారాన్నే రేపుతోంది. సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా కొనసాగే సమయంలో, సిఫార్సు లేఖలపై ఏకంగా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసినపుడు తమ వారికి 50మంది వరకు బ్రేక్ దర్శనాలు చేయించుకోవడం విమర్శలకు దారితీస్తోంది. గత రెండు వారాల్లో ముగ్గురు రాష్ట్ర మంత్రులు టిటిడిపై తమ ఆధిపత్యం చలాయించి పెద్దసంఖ్యలో తమ అనుచరులకు గంటల సమయం బ్రేక్ దర్శనాలు చేయించడం భక్తుల్లో ఆగ్రహం తెప్పించింది.

21వతేదీ వరకు తిరుమల ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసిన సమయంలో ఈ వివాదాలు చోటుచేసుకోవడం మరీ విశేషం. తాజాగా గురువారంరోజు చిత్తూరుజిల్లాకు చెందిన నగరి ఎమ్మెల్యే ,రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా 30మంది తన నియోజకవర్గంకు చెందిన అనుచరులను వెంటబెట్టుకుని తిరుమలకు రావడం, అందరికీ ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేయాలని టిటిడిపై ఒత్తిడి తీసుకురావడం, ఆపై టిటిడి రోజాతోబాటు 10మందికి ప్రోటోకాల్ బ్రేక్‌దర్శనాలు జారీచేయడం, మిగిలిన వారికి సాధారణ బ్రేక్‌దర్శనాలు మంజూరుచేసింది. అయితే తన అనుచరులను టిటిడి బాధపెట్టడంతో మంత్రి హోదాలో ఏకంగా ఆమె ఆలయంలో గంటకుపైగా గడిపి తమవారందరికీ ప్రోటోకాల్ బ్రేక్‌దర్శనం చేయించడం ఇప్పుడు మరింత దుమారం రేపింది. ఇదేతరహాలో నాలుగురోజుల క్రిందట చిత్తూరుజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉషశ్రీచరణ్ ఆగస్టు 15వతేదీ ఉదయం తన నియోజకవర్గం నుంచి అనుచరులను 50మంది వరకు వెంటబెట్టుకుని అందరికీ తిరుమల ఆలయంలో బ్రేక్ దర్శనాలు చేయించడంతో సామాన్యభక్తులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పదిహేనురోజుల క్రిందట మరోమంత్రి సీదిరిఅప్పలరాజు ఇదే తరహాలో తన నియోజకవర్గం నుంచి అనుచరులను 130మందివరకు వెంటబెట్టుకుని తిరుమలకు రావడం, అందరికీ విఐపి బ్రేక్ దర్శనాలు చేయించడంతో సామాన్యభక్తుల దర్శనాలు రెండుగంటలు ఆలస్యమైంది. ఈ విషయం టిటిడి వర్గాలను కుదిపేసింది. ఇలా అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ,ఏడుకొండల వెంకన్న చెంత అమాత్యుల బ్రేక్ దర్శనాల గోల టిటిడి అధికారులకు తలనొప్పి వ్యవహారంగా మారింది. ఏడుకొండలవెంకన్న దర్శనంలో తమ అజమాయిషీ, ఆధిపత్యం నిరూపించుకునేందుకు ఏమాత్రం వెనుకాడటం లేదు. సాధారణంగా వారాంతంలో శుక్ర, శని, ఆదివారాల్లో సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా వుంటే సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసే టిటిడి ప్రోటోకాల్ పరిధిలో ఉన్న ప్రముఖులు స్వయంగా వస్తే తమవెంట మరో ఆరుమందివరకు కుటుంబసభ్యులకు, బంధువులకు బ్రేక్ దర్శనాలకు అనుమతిస్తారు. అయితే ఇప్పుడు టిటిడిలో కొందరు అధికారుల తీరు అందుకు భిన్నంగా మారడంతో ప్రోటోకాల్ పరిధిలో ప్రముఖుల వెంట ఎవరు వస్తున్నారు, వారెవరనేది తెలుసుకోకుండానే ఇష్టానుసారంగా బ్రేక్ దర్శనాలు జారీచేసేస్తుండటం మరింత విమర్శలకు కారణమవుతోంది. సామాన్యభక్తుల దర్శనాలకు పెద్దపీట వేస్తున్నామని ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్న టిటిడి అమాత్యులు వస్తేమాత్రం వారిని కట్టడిచేయలేని పరిస్థితి తలెత్తుతోంది. పైగా ఇటీవల ముగ్గురు మంత్రులు తిరుమల ఆలయంలో ప్రోటోకాల్ నిబంధనలకు తుంగలోతొక్కడం వివాదానికి కారణంగా మారింది. సాధారణంగా ప్రోటోకాల్ బ్రేక్‌దర్శనాల రోజుల్లో వంద నుంచి 150వరకు టిక్కెట్లు జారీ అవుతాయి. మిగిలిన రోజుల్లో 2వేల వరకు అనుమతినిస్తారు. సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా పెరిగిన సమయంలో ,తిరుమలేశుని సర్వదర్శనానికి 15నుంచి 30గంటలు సమయం క్యూలైన్లలో నిరీక్షిస్తుంటే ఏకంగా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేస్తుండటం పరిపాటి. ఓ వైపు టిటిడి వర్గాలు మరోవైపు సామాన్యభక్తులకే నిబంధనలు వర్తిస్తాయా?అనే ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.

ఇప్పుడే ఇలా వుంటే రేపు జగరనున్న వెంకన్న బ్రహ్మోత్సవాల సమయంలో మరెంతమంది ప్రజాప్రతినిధులు ఇలా బ్రేక్ దర్శనాలకు పట్టుబడతారనేది కాలమే నిర్ణయించనుంది.

## చెరువులో స్తంభం వైర్లను సరిచేస్తున్న విద్యుత్ కార్మికులు

### ఈ ఆరాటం.. ప్రాణాలతో చెలగాటం



(ప్రభాతవార్త-పాలకొండ): ఈ దృశ్యాన్ని చూస్తే ఎటువంటి వారికైనా శరీరం జలధరిస్తుంది... జోరుగా వర్షం కురుస్తున్నా ప్రజలకు విద్యుత్‌ను అందించేందుకు వీరే చేస్తున్న ప్రయత్నం అమోఘం. అలుపెరగని శ్రామికులు ఎవరైనా వున్నారంటే వారు కేవలం విద్యుత్ కార్మికులే అని చెప్పవచ్చు. పాలకొండ మండలం నవగాం గ్రామంలో కురుస్తున్న భారీ వర్షాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో చెరువు మధ్యలో ఉన్న విద్యుత్‌స్తంబంపై జోరువానలో మరమ్మతులు చేపుడుతున్న పాలకొండ విద్యుత్‌శాఖ సిబ్బందికి పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ఇంజనీర్లు, లైన్‌ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు ఇలా ఒక్కరేమిటి సిబ్బంది అంతా ప్రకృతి వైపరిత్యాల్లో చేసిన సేవలు అనిర్వచనీయమనే చెప్పవచ్చు. గతంలో వచ్చిన తిత్లీ, హుదూద్ వంటి తుఫాన్ల కారణంగా రాష్ట్రంలో వేలాది విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపడి దాదాపు వారం రోజుల పాటు విద్యుత్ అంతరాయం కలిగిన రోజులవి. అంతటి విపత్కర పరిస్థితుల్లో కూడా విద్యుత్‌శాఖ సిబ్బంది తమ విధుల్లో వీరు నిమగ్నమైన తీరు చెప్పనలది కాదు. వేసవిలో ఒక గంటకాలం కరెంటు తొలగిస్తే చాలు ఇట్టే విద్యుత్‌శాఖ టోల్‌ఫ్రీలకు, విద్యుత్‌శాఖ అధికారులకు ఫోన్‌లు చేసి తిట్టుకున్న ప్రజలకు ఈ నిజాలేవి తెలిసినట్టు లేవు. రాత్రనకా, ఎండనకా, పగలనకా, జోరువానలో సైతం తమ విధులు కొనసాగించి నిరంతరం విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చేస్తున్న వీరికి సెల్యూట్ చేయక తప్పదన్నది పలువురు విద్యాధికులు, గ్రామీణ ప్రాంతవాసులు చెప్పకుంటున్న వాస్తవం. వాస్తవానికి స్వాతంత్ర్య దినోత్సవాలకు, రిపబ్లిక్ డేలకు ఉత్తమ సేవలందించిన అధికారులకు అవార్డులు ప్రకటిస్తున్న ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులను కొనసాగిస్తున్న ఇటువంటి వారికి ఆ రివార్డులు ప్రకటిస్తే ఎంతో మేలన్నది పలువురు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. కష్టపడేవారికి గుర్తింపు లభిస్తే వారు మరింత ప్రోత్సాహంతో ముందుకెళ్తారన్నది మరికొందరి భావన.

## తిరుమలలో వేడుకగా ఉట్లోత్సవం



తిరుమల,ఆగస్టు 20ప్రభాతవార్తప్రతినిధి: ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడే....కలియుగవైకుంఠంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించాడనే విశ్వాసంతో ఆనాటి శ్రీకృష్ణుడికి నివేదించే నివేదనల తరహాలోనే గోకులాష్టమి ఆస్థానం తిరుమల ఆలయంలో నిర్వహించారు. ఆస్థానం మరుసటిరోజు స్వయంగా మలయప్పస్వామితో కలసి శ్రీకృష్ణుడు తిరుచ్చిపై ఆలయం నుంచి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో ఉట్టికొట్టడం సాంప్రదాయం. శనివారం మధ్యాహ్నం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న అనంతరం శ్రీకృష్ణస్వామిని మరో తిరుచ్చిపై, మలయప్పస్వామిని బంగారు తిరుచ్చిపై కొలువుదీర్చి ఆలయానికి ఎదురుగా వేంచేపుచేశారు. ఇక్కడ ఆనాటి జ్ఞాపకాలకు గుర్తుగా ఆలయ అధికారులు ఏర్పాటుచేసిన ఉట్టిని ఆలయ సిబ్బంది, తిరుమల యువకులు ఉత్సాహంగా కొట్టారు. ఇక్కడ యువత ఉట్టికోట్టడం స్వయంగా స్వామివారు వీక్షిస్తారని విశ్వాసం. అక్కడ నుంచి హాథీరాంజీమఠం సమీపంలోకి చేరుకున్న స్వామివారు మహంతుల నుంచి ఆలయమర్యాదలు స్వీకరించారు. కర్పూర హారతులిచ్చి నివేదనలు సమర్పించారు. అనంతరం యువత కోలాహలం, మంగళవాయిద్యాల నడుమ శ్రీకృష్ణస్వామి మాఢవీధుల్లో ఏర్పాటుచేసిన ఉట్లను కొడుతూ ఆలయానికి చేరుకున్నారు. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లను కొడుతూ వెంకన్నకు ఆనందాన్ని కలిగించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దయ్యాయి. ఈ కార్యక్రమంలో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, విజిఓ బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్‌ఓ అల్లంసురేంద్ర, ఆలయ అర్చకులు, మహంతు వంశీయులు పాల్గొన్నారు.



## దర్శనాలు పేరుతో అధికార దుర్వినియోగమా?

### - విఐపిప్రోటోకాల్ దర్శనాల్లో తరిస్తున్న టిటిడి

### - టిడిపి వినూత్న నిరసన

తిరుపతి,ఆగస్టు 20ప్రభాతవార్తప్రతినిధి: దేవుని చెంత సేవాభావంతో వ్యవహరించాల్సిన పాలక మండలి, అధికారులు విఐపిల సేవలో తరిస్తు న్నారని, ఏకంగా రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు ప్రోటోకాల్ దర్శనాల పేరుతో తమ అనుచరులను తీసుకు వచ్చి సామాన్యభక్తులకు ఇబ్బంది కలిగిస్తున్నారని తెలుగుదేశం నేతలు మండిపడ్డారు. ఇటీవల ఏకంగా ముగ్గురు మంత్రులు తమ మందీ మార్బలంతో కొండ ^కు వచ్చి వందలాది మం దిని తీసుకురావడం, రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో అందరికీ బ్రేక్ దర్శనాలు పేరుతో ఆర్భా టం చేయడం పరిపాటిగా మారిందని అన్నారు. సామాన్యభక్తులకు సంతృప్తికర దర్శనం చేయిస్తున్నామని చెప్పుకునే టిటిడి అధికారులు 21వరకు బ్రేక్ దర్శనాలు రద్దుచేశామని ప్రకటించినా మళ్ళీ మంత్రుల సిఫార్సులకు ఎలా దర్శనాలు మంజూరుచేస్తారని ప్రశ్నించారు. ఒక్కో మంత్రి, ఎమ్మెల్యేతోబాటు ప్రోటోకాల్ దర్శనాలు 6మందికి కల్పించినా ఏకంగా వందమందివరకు ఎలా అనుమతినిస్తున్నారని ,టిక్కెట్లు ఎందుకు మంజూరు చేస్తారని మండిపడ్డారు. టిటిడి ధార్మిక సంస్థను వైకాపా కార్యాలయంగా మార్చేస్తారా? అంటూ విమర్శలు చేశారు. టిటిడి పాలన సవ్యంగా సాగాలంటే ఐఏఎస్ హోదాలో ఇఓను నియమించి, సీనియర్ అధికారిని నియమించి భక్తులకు సేవలందించేలా చూడాలని టిడిపి డిమాండ్ చేసింది. పాలకవండలి ఛైర్మన్, టిటిడి ఇఓ తీరుపై విచారణ చేయాలని, ఇఓను బదిలీ చేసి, ఛైర్మన్‌ను తొలగించాలని తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు.

## పప్పిరెడ్డి ఇంట విషాదం

### - శోక సముద్రంలో వాసనాపురం

### - అంత్యక్రియలకు హాజరైన పలువురు ప్రముఖులు



రామాపురం, ఆగస్టు 20ప్రభాతవార్త: వాసనాపురం మాజీ సర్పంచ్ పిఎంఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి కుమారుడు రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అల్లుడు పప్పిరెడ్డి మంజునాథరెడ్డి (35) శుక్రవారం రాత్రి తాడేపల్లి అవంతి అపార్ట్‌మెంట్‌లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో దావాలనంగా వ్యాపించడంతో వాసనాపురం గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. యువకుడు మంజునాథరెడ్డి అకాల మరణం చెందడంతో బంధువులు, స్నేహితులు, వైసిపి కార్యకర్తలు కాపు రామచంద్రారెడ్డి వర్గీయులు జీర్ణించుకోలేక పోయారు. విజయవాడలో పోస్ట్‌మార్టం అనంతపురం శనివారం మృదేహాన్ని విజయవాడ నుండి స్వగ్రామం మండలంలోని వాసనాపురం పంచాయతీ పప్పిరెడ్డిపల్లెకు తీసుకువచ్చారు. సాయంత్రం అంత్య క్రియలు నిర్వహించారు. అల్లుని మరణ వార్తతో విప్ రామచంద్రారెడ్డి కుప్పకూలిపోయాడు. రామచంద్రారెడ్డికి ఏకైక కుమార్తె కావడం, అల్లారు ముద్దుగా

## వైభవంగా శ్రీనివాస కళ్యాణమహోత్సవం


నెల్లూరురూరల్, ఆగష్టు20 ప్రభాతవార్త: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలో టిటిడి, విపిఆర్ ఫౌండేషన్‌లు సంయుక్తంగా నిర్వహిస్తోన్న శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాల్లో శనివారం ప్రత్యేక సేవలుగా నిర్వహించిన పుష్పయాగం, శ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా జరిగాయి. శ్రీవారి సేవలు, కైంకర్యాలు సందర్భంగా గోవింద నామ స్మరణలతో వైభవోత్సవ ప్రాంగణం మారుమోగింది. వివిధ ప్రాంతాల నుండి అసంఖ్యాకంగా భక్తులు శ్రీవారి వివిద సేవలు, కైంకర్యాల్లో పాల్గొని, మొక్కులు తీర్చుకుని పునీతులయ్యారు. భక్తజనావళికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమయిన ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం సుప్రభాతం, తోమాలసేవ, కొలువు, అర్చన, నివేదన, శాత్తుమొర, పుష్పయాగం, సహస్ర దీపాలంకరణసేవ, కళ్యాణోత్సవం, వీధిఉత్సవం, కైంకర్యం, ఏకాంతసేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దర్శనానంతరం భక్తులకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రసాదాలను అందజేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, న్యూఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జిల్లా ఎస్పీ విజయరావు, అదనపు ఎస్పీ హిమవతి, ప్రధానార్చకుల్లో ఒకరయిన వేణు గోపాలదీక్షితులు, ఆగమ సలహాదారు మోహన రంగాచార్యులు, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ళ విభీషణశర్మ, ఎవిఎస్వో నారాయణ పాల్గొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 13,272, మృతులు 36

## దేశంలో మొత్తం బాధితులు 4,43,27,890

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 13,272కేసులు నమోదయ్యాయి.36మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,27,890కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,85,535మంది కోలుకోగా 1,01,166మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,289కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.58 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 80,80,696కి చేరగా, 79,20,772మంది వరకు కోలుకున్నారు. 1,48,191మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 67,42,241కి చేరింది. అందులో 66,63,713 మంది కోలుకున్నారు.70,694మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,38,398కి చేరింది. అందులో 39,88,417 మంది కోలుకున్నారు. 40,204మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,62,092కి చేరింది. అందులో 35,17,830 మంది కోలుకున్నారు.38,033 మంది మరణించారు.

## మూడురాష్ట్రాల్లో పెరుగుతున్న 'టమోటా ఫ్లూ'!




**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** భారత్‌లో టమోటా ఫ్లూ కేసులు భారీగా పెరు గుతున్నాయని, వైద్యులు అప్రమత్తం కావాలని లాన్సెనట్ జర్నల్‌లో ఒక నివేదికప్రచురితం అయింది.ఈ వైరస్‌వల్లచేతులు కాళ్లు మూతిపై ఎర్రటి దద్దుర్లు వస్తాయని గుర్తించింది. గత మే ఆరవ తేదీ కేరళలోని కొలామ్‌లో తొలిసారి టమోటా ఫ్లూకేసును గుర్తించగా ఇప్పటివరకూ 82 మంది చిన్నారులు ఈవైరస్ బారినపడినట్లు తేలింది. బాధితుల్లో ఐదేళ్లలోపు చిన్నా రులే ఎక్కువగా ఉన్నట్లు లాన్సెట్ నివేదిక వివరించింది. కొవిడ్‌నాలుగోవేవ్ సమయంలో టమోటా ఫ్లూ లేదా టమోటా ఫీవర్ భారత్‌లోని కేరళలో ఐదేళ్లలోపు చిన్నారుల్లో బయటపడిందని లాన్సెట్ జర్నల్ నివేదిక బయట పెట్టింది.ఉదరభాగంలో పేగులకు ఈ వైరస్ సోకుతోంది. అయితే రోగనిరోధకశక్తి ఎక్కువగా ఉండే పెద్దవారిలో ఈవైరల్ లక్షణాలు కనిపించవు. టమోటా ఫ్లూ బాధితులకు జ్వరం, వొళ్లునొప్పులు, కీల్లవాపు అలసట వంటి లక్షణాలుంటాయని, కొందరు రోగుల్లో వాంతులు, విరోచనాలు, కీళ్ల వాపులు, నొప్పులు కూడా కనిపిస్తాయని తేల్చింది. కేరళలోని కొల్లంలో తొలి సారి గుర్తించిన ఈవైరస్ అంచన్, ఆర్యంకపు, నెడువథూర్‌ప్రాంతాల్లోకూడా కనిపించినట్లు లాన్సెట్ వెల్లడించింది. వీటితోపాటు కేరళ పొరుగురాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక సహా ఒడిశాలోకూడా టమోటాఫ్లూకేసులు వచ్చినట్లు వివరించింది. భువనేశ్వర్ రీజినల్ మెడికల్ రీసెర్చి సెంటర్ ప్రకారం ఒడిశాలో 26 మంది చిన్నారులు టమోటా ఫ్లూ బారినపడ్డారు. ఈరోజు వరకూ కేరళ, తమిళనాడు, ఒడిశామినహా మరే రాష్ట్రాల్లోను ఈకేసులు రాలేదని లాన్సెట్ నివేదిక వివరించింది. ఇది స్వీయనియంత్రణవ్యాధి అని చికిత్సకు ఏవిధమైన ఔషధాలు లేవని తెలిపారు. ప్రమాదకరమైన అంటువ్యాధి అని కూడా హెచ్చరించారు.చిన్నారుల చేతులు,పాదం, నోరు, పెదవులమీద టమోటా ఫ్లూ సోకినట్లు గుర్తించారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ కథనం ప్రకారం చాలా సందర్భాల్లో వైరల్ అనారోగ్యం జ్వరం, నోటిలో నొప్పి తోకూడిన పుండ్లు, చేతులు, పాదాలు పిరుదులపై బొబ్బలతో దద్దుర్లువంటివి కనిపిస్తాయని వివరించింది.

## యేడాదిలో అమ్మిందే రూ.350 కోట్లు.. వెయ్యి కోట్లు ఎలా ఖర్చు చేస్తాం: డోలో 650



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** కరోనా మహమ్మారి సమయంలో వైరస్ బాధితులకు పారాసెటమాల్ డ్రగ్ 'డోలో 650' మాత్రను సిఫారసు చేసినందుకుగాను వైద్యులకు దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు నజరానాగా ఇచ్చారనే వార్తలపై ఆ కంపెనీ స్పందించింది 'డోలో' తయారుదారు మైక్రో ల్యాబ్స్‌లిమిటెడ్ కమ్యూనికేషన్స్ వైస్ ప్రెసిడెంట్ జయరాజ్ గోవిందరాజు ఈ ఆరోపణలను నిరాధారం అని ఖండించారు. డోలో-650 మాత్రను రాసేందుకు తయారీ దారులు డాక్టర్లకు రూ.1000 కోట్ల తాయిలాలు ఇచ్చారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ ఎఎస్ బోపన్నలతో కూడిన ధర్మాసనం ఇది తీవ్రంగా పరిగణించాల్సిన విషయం అని అభిప్రా యపడింది. ఈ వ్యవహారంలో కేంద్రం తన స్పందనను 10 రోజుల్లోగా తెలియచేయాలని సుప్రీం ధర్మాసనంఆదేశించింది. ఈ విషయంపై జయరాజ్ గోవిందరాజు మాట్లాడుతూ, కొవిడ్ టైమ్‌లో డోలో 650 కోసం మేము రూ.1000కోట్లు ఖర్చు చేశామనడంలో వాస్తవం లేదు. ఎందుకంటే గత సం వత్సరంలో అత్యధికంగా అమ్ముడైన ఈ బ్రాండ్ ద్వారా మాకు రూ.350 కోట్లువచ్చాయి. అలాంటిది దీని కోసం మేం వెయ్యికోట్లు ఎలా ఖర్చు చేస్తాం? మేమే కాదు ఏ కంపెనీ కూడా ఒక బ్రాండ్ కోసం అంత మొత్తాన్ని ఖర్చు చేయదు అని స్పష్టం చేశారు. వెయ్యి కోట్ల మొత్తం అనేది తమ కంపెనీ గత కొన్ని సంవత్సరాలుగా మార్కెటింగ్ కోసం చేసిన ఖర్చు అన్నారు. డోలో 650తో పాటు అన్ని రకాల పారాసిటెమాల్ మాత్రల ధరలు నియంత్రణలోనే ఉన్నాయని పేర్కొన్నారు.డోలో 650 మాత్రం దశాబ్దానికిపైగా ప్రసిద్ధ, విశ్వస నీయ బ్రాండ్‌గా మార్కెట్‌లో బ్రాండ్ లీడర్‌గా ఉందని ఆయన అన్నారు. కరోనా సమయంలో ట్రీట్‌మెంట్ ప్రోటోకాల్ ప్రకారం జ్వరాన్ని నిర్వహించే మాత్రగా డోలో 650 మరింత ప్రాచుర్యం పొందిందని అభిప్రాయపడ్డారు. కేవలం డోలో మాత్రలు మాత్రమే కాకుండా విటమిన్ సి, జింగ్‌మాత్రలనుకూడా కొవిడ్‌కాలంలో విస్తృతంగాఉపయోగించారని చెప్పారు.

## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్ సస్పెన్షన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ప్రధాని నరేంద్ర మోడీ, మహిళా ఐఎఎస్ అధికారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ కానిస్టేబుల్ సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ ఘటన కాన్పూర్లో చోటు చేసుకుంది. కాన్పూర్ క్రైం బ్రాంచ్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అజయ్‌గుప్తా ట్విట్టర్‌లో ప్రధానితో పాటు మహిళా ఐఎఎస్ అధి కారిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. వివాదాస్పద ట్వీట్లు చేసి వాటికి సమా ధానం కూడా ఇచ్చాడు. వీటికి సంబంధించిన స్క్రీన్ గ్రాబ్స్ సోషల్ మీడి యాలో వైరల్ కావడంతో, అధికారులు గుర్తించి విచారణకు ఆదేశించారు. కాన్పూర్ హెడ్ క్వార్టర్స్ కూడా ఈ విషయాన్ని గుర్తించి, ఆ తర్వాత కానిస్టే బుల్‌ను సస్పెండ్ చేసింది. అజయ్ గుప్తా చాలా కాలంగా కమిషరేట్ క్రైం బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఆగస్టు 14న పోలీసు పతకాలను ప్రక టించగా, పతక జాబితాకు సంబంధించి అజయ్ గుప్తా సోషల్ మీడియాలో కమిషనరేట్ అధికారులు, డిజిపిని ప్రశ్నించాడు. దీనిపై కమిషనరేట్ పోలీ సులు సమాధానం ఇచ్చారు. ఈలోగా అజయ్ పాత ట్వీట్లు బయటపడ్డాయి. వీటిపై స్పందించిన అతను ప్రధానిపైనా, మహిళా ఐఎఎస్ అధికారిపైనా అవమానకర వ్యాఖ్యలు చేశాడు. తన ట్వీట్స్ వైరల్ అయిన విషయం తెలియడంతో అజయ్ తన ట్విట్టర్ అకౌంట్‌ను డిలీట్ చేశాడు. కానీ అప్పటికే వివాదాస్పద ట్వీట్ స్క్రీన్‌షాట్స్, యూఆర్ఎల్‌లను అధికారులు సేవ్ చేశారు. విచారణ తర్వాత అడిషనల్ సిపి ఆనంద్ కులకర్ణి అతడిని సస్పెండ్ చేశారు. ఈ విషయంపై పోలీస్ కమీషనర్ జోగ్‌దండ్ మాట్లాడుతూ, ఒక కానిస్టేబుల్ సోషల్ మీడియాలో తన హద్దులు దాటి కొన్ని పోస్టులు పెట్టాడు. ఇది పోలీసు ఉద్యోగం కాబట్టి మాకు కొన్ని పరిమితులు ఉన్నాయి. ఇది మ ప్రవర్తనా నియమాలను ఉల్లంఘించడమే కాబట్టి మేము అతనిని సస్పెండ్ చేసి, శాఖాపరమైన విచారణకు కూడా ఆదేశించాము అని ప్రకటించారు.





# మూడు రాష్ట్రాలను కుదిపేసిన భారీ వర్షాలు, వరదలు

- వరదలకు కొట్టుకునిపోయిన వంతెన
- హిమాచల్‌ప్రదేశ్‌లో నిలిచిన రైలు సర్వీసులు
- విద్యాసంస్థలను మూసేయాలని ఆదేశాలు
- 25 వరకూ భారీ వర్షాలు తప్పవని హెచ్చరికలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** దేశంలోని మూడు రాష్ట్రాల్లో ఆకస్మిక వరదలు ప్రజలను అతలాకుతలంచేసాయి. ఉత్తరాఖండ్, ఒడిశా, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో సంభవించిన భారీ వర్షాలు వరదలకు అనేకమంది నిరాశ్రయుల య్యారు. ఉత్తరాఖండ్‌లో అయితే ఆకస్మికంగా కురిసిన కుంభవృష్టికారణంగా ఒక వంతెన సైతం కొట్టుకుని పోయింది. సాంగ్‌నదిపై నిర్మించిన ఈ వంతెన భారీ వరదలకు కుప్పకూలి కొట్టుకునిపోయింది. ముస్సోరిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఈ ప్రాంతం ఉంది. శనివారం తెల్లవారుఝామున సంభవించిన ఈ కుంభవృష్టి, వరదలకు నలుగురు చనిపోగా మరో పది మంది ఆచూకీ గల్లంతయింది. నదులు గట్లు తెగ కొట్టుకుని వంతెనలు, కాలనీలను ముంచెత్తాయి. గ్వాద్‌గ్రామంలోని రెండుఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఏడుగురు కుటుంబీకులు ఈ శిధిలాలకింద చిక్కుకుపోయారు. రెండు మృతదేహాలను వెలికితీసారు. కొథార్‌గ్రామంలో ఒక వృద్ధురాలు ఇంటి శిధిలాలకింద చిక్కుకుని చనిపోయింది. ఇక బినాక్ గ్రామంలో అయితే ఇల్లు కూలడంతో దర్శనిదేవి సమాధి అయిపోయింది. తర్వాత గ్రామస్తులు ఆమె మృతదేహం వెలికితీసారు. అతివృష్టి కాస్తా కుంభవృష్టిగా మారింది. మొత్తం 13 గ్రామాలు పౌరిజిల్లాలో వరదలకు లోనయ్యాయి. అన్ని అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలను మూసివేయాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీచేసారు. తోన్స్ నదిపై నిర్మించిన శివాలయంలోకి వరదనీరుప్రవేశించింది. అలాగే తపకేశ్వర్ గుహల్లోకి కూడా పెద్ద ఎత్తున వరదనీరుప్రవేశించింది. రాయ్‌పూర్‌ప్రాంతంలో తెల్లవారుఝామున 2.15 గంటలకు మేఘాలు గర్జించాయి. సాంగ్ నదిపై థానో వద్ద నిర్మించిన వంతెన కొట్టుకునిపోయింది. ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి దెబ్బతిన్నప్రాంతాలను సందర్శించారు. వాహన రాకపోకలను వెంటనే పునరుద్ధరించాలని ఆదేశాలు జారీచేసారు. అవసరమైతే ఆర్మీ సాయం కూడా తీసుకుంటామని చెప్పారు. రాయ్‌పూఐర్ ఎమ్మెల్యే ఉమేశ్‌శర్మ కావు, ఘర్వాల్‌కమిషనర్ సుశీల్‌కుమార్‌లు ఆయన వెంట వచ్చారు. ముస్సోరి ఎమ్మెల్యే గనేష్‌జోషి, డెహ్రాడూన్ కలెక్టర్ సోనికాలుకూడా దెబ్బతినప్రాంతాలను పరిశీలించారు. సుమారు 12 గ్రామాల్లో వరదనీటి బురద పేరుకుని పో యింది. ఉత్తరాఖండ్ లోని మాల్‌దేవ తాన, భుట్సి, తౌలియకతాల్, తాత్యుద్, లవర్ఖా, రినాల్ గఢ్, ధుత్తు, రాగడ్‌గావ్, సర్‌ఖేత్ గ్రామాలు తీవ్రస్థా యిలో దెబ్బతిన్నాయి. దెబ్బ తిన్న గ్రామాల ప్రజలను పంచాయతీ భవనాలు, స్కూళ్లలోకి తరలించారు. అలాగే హిమాచల్ ప్రదేశ్ లోని ఆకస్మికవరదలకు 13 మంది చనిపోగా మరో ఆరుగురు కూడా మృతిచెందారు. వేరు వేరు సంఘటనల్లో వేరువేరు ప్రాంతాల్లో ఈమరణాలు సంభవించినట్లు హిమాచల్‌ప్రభుత్వం ప్రకటించింది. మరో 22 మంది ఈ వరదల్లో చిక్కుకుపోయారు. హారిర్‌పూర్‌జిల్లాలో చిక్కుకుని పోయినవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు కృషిచేస్తున్నాయి. జోగిందర్ నగర్, పఠాన్‌కోట్‌రూట్‌లో రైళ్ల రాకపోకలను సస్పెండ్‌చేసారు. కాంగ్రా జిల్లాలోని చక్కి వంతెన దెబ్బతినడంతో ఈచర్యలుచేపట్టారు. ఈ వంతెన ఎంతమాత్రం సురక్షితం కాదని రైల్వే అధికా రులు ప్రకటించారు. ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. చంబా జిల్లాలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. బానేత్‌గ్రామంలో ఉదయం 4.30 గంటలకు కొండ చరియలు విరిగిపడి ముగ్గురు చనిపోయారు. మండి ప్రాంతంలో ఒక బాలిక చనిపోగా మరో 13 మంది కూడా వరదలధాటికి మృతిచెందారు. మండికటోలా ప్రషార్‌రోడ్‌లోని కిలోమీటర్ దూరంలో బాలిక మృతదేహాన్ని గుర్తించి గ్రామానికి తెచ్చారు. ఆమె కుటుంబంలోని ఐదుగురుసభ్యులు కూడా కొట్టుకునిపోయారని అదికారులు తెలిపారు. హిమాచల్‌కు చెందిన బియాస్ నదికి భారీ వరదలు సంభవించాయి. కషన్ గ్రామంలోకూడా కొండచరియలు విరిగిపడటంతో ఎనిమిది మంది కుటుంబీకులు సమాధి అయిపోయారు. మండి జిల్లాలో అనేకరోడ్లు వర్షాలు, వరదలకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అనేకచోట్ల కొండచరియలు విరిగిపడి రోడ్లపైకి దొర్లుకువచ్చాయి. వాహనాలు కూడా అనేకప్రాంతాల్లో దెబ్బతిన్నాయి. ఇళ్లలోకి వర్షపునీరుప్రవేశించింది. బాల్, సదర్, తునాగ్, మండి, లమతాచ్ ప్రాంతాల్లో ఇళ్లన్నీ వర్షపునీటితో నిండినట్లు అధికారులు తెలిపారు. హిమాచల్ మండలి జిల్లాలో పాఠశాలలను మూసివేయాలని ఆదేశించారు. చక్కినదిపై నిర్మించిన వంతెనకు రెండు స్తంభాలు కొట్టుకునిపోయాయి. దీనితో మండి నేషనల్ హైవేను మూసివేసారు.

ఈనెల 25వ తేదీవరకూ ఈ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది. కాంగ్రా, చంబా, మండి, కుల్లు,సిమ్లా, సిర్మౌర్; సోలన్, హారిర్‌పూర్; ఉనా, బిలాస్‌పూర్‌జిల్లాల్లో భారీ వర్షాలుంటాయని అధికారులు హెచ్చరించారు. అలాగే ఒడిశా తీరప్రాంత గ్రామాలకు కూడా భారీ వర్షాలు వరదల ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# 26/11 తరహా విధ్వంసం చేస్తాం

## ఆరుగురు వ్యక్తులు ముంబయి ఆపరేషన్, ముంబయి ట్రాఫిక్ పోలీస్ వాట్సాప్ నంబరుకు హెచ్చరిక సందేశాలు



**ముంబయి, ఆగస్టు 20:** దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో 26/11 తరహా దాడులునిర్వహిస్తామని ముంబయి పోలీసులకు పాకిస్తాన్ అంతర్జాతీయ కోడ్‌తో ఉన్న ఒక ఫోన్‌కాల్ రావడంతో నగరం మొత్తం అప్రమత్తం అయింది. కోస్తా తీరం వెంబడి గస్తీని కూడా పెంచారు. తీరం వెంబడి ముంబయి నౌకాదళ అదికారులతోపాటుమొత్తం నిఘాను అప్రమత్తంచేసారు. నగర పోలీస్ కమిషనర్ వివేక్‌ఫన్సాల్కర్ మాట్లాడుతూ 26/11 తరహా దాడులు నిర్వహిస్తామనిఫోన్ కాల్ వచ్చిందని చెప్పారు. దీనితో ముంబయి పోలీస్ శాఖ యాంటి టెర్రిస్ట్ స్క్వాడ్ మొత్తం బరిలోకి దిగింది. పోలీసులకు గత రాత్రి 11.30 గంటలప్రాంతంలో ఒక సందేశం వచ్చిందని, 26/11 తరహా దాడులు తప్పవని ఆ సందేశంలో హెచ్చరికలున్నట్లు కమిషనర్ వెల్లడించారు. 26/11 దాడులునిర్వహించి ఉగ్రవాది అజ్మల్ కసబ్, అల్‌ఖైదా నేత ఆయ్‌మన్ అల్‌జవహరిలకు ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరికలు చేసినట్లు ఉందని పోలీసులు చెపుతున్నారు. అంతేకాకుండా వారి అనుయాయులు కొందరు ఇప్పటికే భారత్‌లో పనిచేస్తున్నారని కూడా స్పష్టం చేసినట్లు వివేక్ తెలిపారు. ప్రాథమిక ఆధారాలను బట్టిచూస్తే ఈ సందేశాలు పాకిస్థాన్ దేశం కోడ్‌తోనే వచ్చినట్లు నిర్ధారణ అయిందని అన్నారు. ఈ హెచ్చరిక సందేశాలను తీవ్రంగాపరిగణిస్తున్నామని, ముందు తక్షణ దర్యాప్తుకు ఆదేశించినట్లు తెలిపారు. కోస్ట్‌గార్డ్‌తోకలిసి సమన్వయంతో కోస్తా తీరం వెంబడి గస్తీని కూడ ముమ్మరంచేసామన్నారు. ఇందుకోసం సాగర్‌కవచ్ ఆపరేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. వొర్లీ పోలీస్ స్టేషన్‌లో ఇందుకు సంబంధించి ముందు కేసునమోదుచేసినట్లు ఫన్సాల్కర్ వివరించారు. ఈ టెక్స్ట్ సందేశాలు ముంబయి ట్రాఫిక్ పోలీసుల హెల్ప్‌లైన్ నంబర్‌కు వచ్చినట్లు ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ వొర్లి పోలీస్ స్టేషన్ వద్దనే ఉందని అధికారులు తెలిపారు. ఈ సందేశాల్లో ఆరుగురు ఈ దాడులు కొనసాగిస్తారని చెపితే మరొక సందేశంలో ముంబయిని విధ్వంసంచేసే పథకం అమలవుతోందని వివరించారు. 26/11నాటి గతస్మృతులు గుర్తుకు తెస్తామని హెచ్చరికలుచేసినట్లు తేలింది. 2008 నవంబరు 26వ తేదీ పాక్ ఉగ్రవాదులునిర్వహించిన దాడుల్లో 166మంది చనిపోగా 300 మందికిపైగా తీవ్రగాయాలపాలయిన సంగతి తెలిసిందే.ఇపుడు తాజాగా వచ్చిన హెచ్చరికసందేశాలు రాయగడ్‌కోస్తాకు సమీపంలోనే ఎకె47 తుపాకులతో ఉన్నఅతిపెద్ద మరపడవను స్వాధీనం చేసుకున్న తర్వాత వచ్చాయి.అయితే పడవ స్వాధీనంలో ఎలాంటి ఉగ్రభావజాలంలేదన్నారు.

# చంపేస్తామంటూ కర్ణాటక మాజీ సిఎంకు బెదిరింపు కాల్స్



**బెంగళూరు, ఆగస్టు 20:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత సిద్ధరామయ్యను హాతమారుస్తామని వచ్చిన బెదిరింపు కాల్స్‌పై విచారణకు ఆదేశించినట్లు ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు. తాను సిద్ధ రామయ్యను కలిశానని, తగిన భద్రతతో పాటు సమగ్ర విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చానని చెప్పారు. ఈ మధ్య కొడగు పర్యటనలో సిద్ధరామయ్య కారుపై గుడ్డు విసిరి, నల్ల జెండాలు ప్రదర్శించిన తర్వాత ఆయన భద్రతపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటుందని, దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తామని సిద్ధరామయ్యకు హామీ ఇచ్చామని సిఎం బొమ్మై తెలి పారు. బెదిరింపు కాల్స్‌కు సంబంధించిన వివరాలు ఇవ్వాలని సిద్ధరామయ్యను కోరానని, వాటిపై సమగ్ర విచారణ జరిపిస్తానని ఆయన మీడియాకు వివ రించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల గురించి డిజిపితో కూడా మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు. ఇతరులను రెచ్చగొట్టేలా చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేలా ఎవరూ ప్రకటనలు చేయకూడదు. రెండు వర్గాలకీ చెబుతున్నాను. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీలందరికీ ఆదేశాలు ఇవ్వాలని డిజిపిని కోరాను. ఇటీవలి పరిణామాల నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి తగిన భద్రతను, అవసరం అయితే అదనపు భద్రత కల్పించాలని ఆదేశించాము అని బొమ్మై చెప్పుకొచ్చారు. అంతకుముందు, సిద్ధరామయ్య ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యక్తులు గాంధీని చంపారు, వారు నన్ను వదులుతారా? అని పేర్కొన్నారు. గాంధీని కాల్చిన గాడ్సే ఫొటోకు పూజలు చేస్తున్నారని విమర్శించారు.

# 60 కోట్లు దాటిన ప్రపంచ వైరస్ కేసులు

## 64.70 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఆగస్టు 20:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి కొనసాగుతోంది. ఒక్కరోజులోనే 5.12 లక్షల కొత్తకేసులు వెలుగు చూసాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 77 వేల మందికి కరోనా సోకి వారిలో 830 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా కేసులు 60 కోట్లను దాటేసాయి. శనివారం నాటికి 60.09కోట్లకుపైగా కరోనా బాధితులున్నట్లు తేలింది. అలాగే మరణాలు సైతం 64.70 లక్షలకు చేరుకున్నాయి. రికవరీలు 57.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.52 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.967 కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.95 లక్షలమంది చనిపోయారు. మరో 9403 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.68 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో కరోనా బాధితులు 11.32 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.17 లక్షలమంది చనిపోయారు. మరో 9771 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.94 కోట్లమందికికరోనాసోకి 14.59 లక్షలమంది చనిపోయారు. మరో 13,167 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.06 కోట్లకుపైగా నమోదు కాగా మరో 73.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.32 కోట్లకుపైగా బాధితులుంటే వాఇరలో 13.22 లక్షలమంది చనిపోయారు. మరో 10,554 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.60 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,195 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,02,392 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.20 కోట్లమంది వైరస్‌తో సతమతం అవుతుంటే వారిలో 18,677 మంది చనిపోయ3ఆరు. రికవరీలు 1.16 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 3,02,075 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో ఐసియుల్లోనే కొనసాగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# మొగదిషు పార్క్ హాయత్‌పై మిలిటెంట్ల దాడి



**మొగాదిషు,(సోమాలియా), ఆగస్టు 20:** సోమాలియా రాజధాని మొగాదిషులో అల్‌ఖైదా సంబంధిత మిలిటెంట్లు ఒక హోటల్‌పై దాడిచేసి మొత్తం అధికారులందరినీ తమ అధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేయడంతో సైన్యం, పోలీస్ సంయుక్తంగా అడ్డుకు న్నాయి. అయితే మిలిటెంట్లు ఇప్పటికీ దాడులకు పూనుకుం టున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. సోమాలియాలోని అల్‌షబాబ్ మిలిటెంట్లు గడచిన దశాబ్ద కాలంగా ప్రభుత్వాన్ని పడగొట్టి తమ అధికారంతో ఇస్లామిక్ చట్టాలతో పాలన కొనసాగించేదిశగా పథక రచనచేస్తున్నారు. కాగా శనివారం జరిగిన ఈ పార్క్ హాయత్ హోటల్ దాడిలో 12 మంది చనిపో యారు. వీరంతా అమాయక పౌరులని నిఘా అధికారి మహ్మాద్ ధృవీకరించారు. శుక్రవారం రాత్రినుంచే ఈపేలుళ్లు ప్రారంభం అయ్యాయని, తుపాకుల కాల్పులమోత రాజధానిలో శనివారం ఉదయం వరకూ కొనసాగింది. అనేకచోట్ల పేలుళ్ల శబ్దాలు మరింతగా వినిపించాయని, అయితే ప్రభుత్వ దళాలు మాత్రం పార్క్ హాయత్ హోటల్‌ను మళ్లీ తమ అధీనంలోకి తీసుకున్నట్లు ప్రకటించాయి. ఈ దాడిలో హోటల్‌లో అత్యధిక భాగం తీవ్రంగా దెబ్బతిన్నది. గత మేనెలలో అధ్యక్షుడుగా హాసన్ షేక్ మహ్మాద్ బాద్యతలు స్వీకరించిన తర్వాత జరిగిన పెద్ద దాడిగా చెపుతున్నారు. అల్‌ఖైదా అనుబంధంగా ఉన్న అల్‌షబాబ్‌గ్రూప్ ఈ దాడులకు తామే కారకులమని ప్రకటించింది. జీహాదిగ్రూప్‌ప్రకటనలు పరిశీలించే సైట్ ఇంటెలిజెన్స్‌గ్రూప్ అల్‌ఖైదా అనుబంధ సంస్థ ప్రకటనను విశ్లేషించింది. దాడిలో దెబ్బతిన్న హాయత్ హోటల్ ప్రభుత్వ అదికారులు, ప్రజాప్రతినిదులు అత్యధికంగా బసచేసే హోటల్. ఈదాడిలో వారిలో ఎవరైనా పట్టుబడిందీ లేనిదీ వివరాలు తెలియరాలేదు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో అపశ్రుతి..

**లక్నో, ఆగస్టు 20:** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. ఆలయంలో అర్థరాత్రి కిక్కిరిసిన భక్తుల రద్దీతో ఊపిరాడక ఇద్దరు మృతి చెందిన విషాద సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని మధురలో చోటు చేసుకుంది. వేడుకల్లో భారీ రద్దీ కారణంగా ఊపిరాడక ఇద్దరు మృతి చెందినట్లు పోలీసులు శనివారం తెలిపారు. బాంకే బీహారీ ఆలయంలో అర్థరాత్రి వేడుకల సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు. ఆలయంలోంచి బయటకు వచ్చే మార్గంలో ఒక భక్తుడు స్పృహతప్పి పడిపోయాడు. దీని కారణంగా భక్తుల రాకపోకలను పరిమితం చేశారు. వారి రద్దీ ఎక్కువగా ఉండడంతో ఆవరణలో ఉన్న చాలా మంది ఊపిరాడక ఇబ్బందులుపడ్డారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయానికి భక్తుల సంఖ్య ఆకస్మాత్తుగా పెరిగింది. హారతి ఇచ్చే సమయంలో ప్రజలు కాంప్లెక్స్‌కు భారీగా చేరుకోవడంతో ఆ ప్రాంతం కిక్కిరిపోయింది. దీంతో ఊపిరాడక ఇద్దరు భక్తులు చనిపోయారు. ఇద్దరిలో ఒకరు మహిళగా చెప్పారు. మధుర సీనియర్ పోలీస్ అభిషేక్ యాదవ్ ఈ ఘటనలో మరో ఆరుగురు గాయపడినట్లు వెల్లడించారు. వారికి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మధురలోని కృష్ణ జన్మభూమి ఆలయాన్ని సందర్శించారు. శ్రీ మహా విష్ణువు ఎనిమిదవ అవతారమైన శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతిసంవత్సరం జన్మాష్టమిని ఘనంగా జరుపుకుంటారు.

## హాస్టల్ బాలికతో మురుగునీరు తాగించిన వార్డెన్ పోలీసులకు ఫిర్యాదులు చేసిన తల్లి

**రాంచి, ఆగస్టు 20:** జార్ఖండ్ రాష్ట్రం గర్వాజిల్లాలోని కస్తూర్బా గాంధీబాలికా ఆవాసీయ విద్యాలయ ప్రభుత్వ గురుకులపాఠశాలలో తమ కుమార్తెను కాలువలో నీరుతాగాలని హాస్టల్ వార్డెన్ డిమాండ్ చేసినట్లు బాలిక తల్లితండ్రులు ఆరోపించారు. ఏడో తరగతి చదువుతున్న కంచన్ కుమారిని హాస్టల్ వార్డెన్‌సుమన్ అగర్వాల్ వేధించినట్లు బాధితురాలి తల్లి కౌసల్యాదేవి ధుర్కిపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. ఈనెల 16న తన కుమార్తె అస్వస్థతకు లోనయిందని, నిద్రపోతున్న సమయంలో వార్డెన్ సాయంత్రం 4 గంటల సమయంలో ఆమెను నిద్రలేపి గొడవచేసారని బాధితురాలి తల్లి ఆరోపించింది. ఆమె కంచన్‌ను కర్రతో పదేపదే కొట్టిందని ఆమె స్పృహతప్పిపడిపోయే సమయంలో పక్కనే ఉన్న కాలువలోని నీటిని బలవంతంగా తాగించిందని ఫిర్యాదుచేసింది. హాస్టల్ కుక్‌ద్వారా ఈ సమాచారం తెలిసిందని కౌసల్య తన ఫిర్యాదులో వెల్లడించింది. వార్డెన్ ఈ ఆరోపణలన్నీ నిరాధారం అని కొట్టివేసింది. ఆ అమ్మాకి స్కూలులో క్షుద్రపూజలగురించి మాట్లాడి దెయ్యం పట్టినట్లు ప్రవర్తిస్తూ ఇతర విద్యార్థులను భయపెట్టేదని, ఆమెపై పలువురు ఫిర్యాదులుచేసారని, తాను ఎదురుపడితే మూర్ఛపోయినట్లు నటించిందని ఇతర విద్యార్థులు మురికి కాల్వ నుంచి నీరు తీసుకురావాలని ఆడిగారని, కానీ ఆమెను బలవంతంగా తాగించలేదని వార్డెన్ సుమన్ అగర్వాల్ వెల్లడించింది. అయితే ఈఘటనపై ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటుచేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని, దోషులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని గార్వాజిల్లా డిసి రమేష్ గోలప్ చెప్పారు.

## పశువుల అక్రమ రవాణా కుంభకోణం కేసు

# టిఎంసి నేత అనుబ్రతాకు బెయిల్ నిరాకరించిన కోర్టు



**కోల్‌కతా, ఆగస్టు 20:** తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు అనుబ్రతా మండల్‌ను పశువుల అక్రమ రవాణా ఆరోపణలతో సిబిఐ ఆరెస్టు చేసింది. ఆయన బెయిల్ కోరగా కోర్టు తిరస్కరించింది. మరోవైపు సిబిఐ ఆగస్టు 24వరకు నాలుగు రోజుల పాటు తమ కస్టడీకి ఇమ్మని కోరింది. అనుబ్రత సాక్ష్యాలు తారు మారు చేయగల సమర్థుడని, అతనికి బెయిల్ ఇస్తే కేసును నిర్వీర్యం చేసేందుకు భారీ ఎత్తున అక్రమా లకు పాల్పడతాడని కేంద్ర ప్రత్యేక దర్యాప్తు సంస్థ పేర్కొంది. పదిసార్లు సమన్లు జారీ చేశామని, మొదటి నుండి కూడా అనుబ్రత మండల్ సహకరించలేదని సిబిఐ లాయర్ అన్నారు. అంతేగాక తనకు పూర్తి విశ్రాంతి కావాలని ఒక డాక్టర్‌ను ప్రిస్క్రిప్షన్ రాయాలని ఒత్తిడి చేశాడని కౌన్సిల్ ఆరోపించింది. పశువుల అక్రమ రవాణా కుంభకోణంలో అనుబ్రత మండల్‌ను విచారించేందుకు సిబిఐ ఆగస్టు 11న ఆయనను అరెస్టు చేసింది. విచారణలో భాగంగా మండల్‌కు చెందిన ఒక రైస్ మిల్‌పై శనివారం సిబిఐ సోదాలు నిర్వహించిందని సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. మిల్లులో తనిఖీకు వెళ్లిన సిబిఐ సిబ్బందికి అక్కడ పెద్ద ఎత్తున వాహనాలు ఉన్నట్లు కనిపించింది. తృణమూల్ కాంగ్రెస్ బిర్భమ్ జిల్లా అధ్యక్షుడు ఏ విధంగా డబ్బు సంపాదించాడని తెలుసుకునేందుకు మిల్లులో సోదాలు నిర్వహించినట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా అధికారి తెలిపారు. మండల్ రైల్‌మిల్లును 2017లో కొనుగోలు చేశారు. మరణించిన తన భార్య, తన కూతురు పేర్లతో ఉన్న అనేక కార్యాలయాల చిరునామాలకు రైస్‌మిల్లును జతచేసినట్లు తెలిసిందన్నారు. పశువుల అక్రమ రవాణా కుంభకోణంలో ఇంకా ఎన్ని రకాల ఆస్తులు ఉన్నాయో బయటపెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అధికారి పేర్కొన్నారు. రైస్‌మిల్లు సెక్యూరిటీ సిబ్బం ది బయటికి పంపించిన సిబిఐ సిబ్బంది మిల్లులో అరగంటపాటు సోదాలు నిర్వహించారు. ఈ కేసులో జిల్లాలో మండల్‌కు సంబంధించిన అన్ని కార్యాలయాలను సోదా చేయనున్నట్లు అధికారి తెలిపారు. పశువుల అక్రమ రవాణా కేసులో మండల్‌ను ఆగస్టు 11న అరెస్టు చేసిన సిబిఐ అదేవిధంగా ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా నివాసంలోను సోదాలు నిర్వహించింది. ఇదంతా బిజెపియేతర రాష్ట్రాలపై జరుగుతున్న కుట్ర అంటూ పలువురు ఆరోపిస్తున్నారు.

# రాహుకేతు రాబడి బంద్‌తో కుదేలు



రాహుకేతుదోష నివారణ పూజల మండపాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొందరు రాహుకేతుదోష నివారణ పూజల, స్వామి అమ్మవార్ల గర్భగుడిల వద్ద పూజలు చేయు అర్చకులు,వేదపండితులు అక్కడ తట్టల ఆదాయాలతో విలాసవంత జీవితాలకు అలవాటు పడ్డారు. తమ తాహతుకుమించిన గొప్పలకు వెళ్లారు. అక్కడ ఆదాయాలను బేరిజు వేసుకొని కొందరు రూ.6,10ల వడ్డీలకు, మరి కొందరు రోజు వారి ఫైనాన్సులను తీసుకొని అప్పుల పాలయ్యారు. అయితే గత 45 రోజులుగా ఆలయంలో తట్టల సంప్రదాయాలకు, నిర్బంధ వసూళ్ళకు, పూజలకు' దక్షిణ' ఖరారు చేసి వసూలు చేసుకొని పంచుకునే విధానాలకు స్వస్తి చెప్పారు.దాంతో ఇక్కడ విలాసవంత జీవితాలకు పాల్పడిన వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఓ వైపు కుటుంబాలు గడవటం కష్టంగా మారగా అప్పుల వారి వత్తిడితో అతలాకుతలంగా మారింది. ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్తితి చోటు చేసుకుంది.కొందరి పరిస్థితి కుదేలైంది.

శృతిమించిన వసూళ్ళు: కట్టడికిచర్యలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొంత కాలం నుంచి రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకునే మండపాల్లో డ్యూటీలకో సర్కారువారి వేలం పాట' అన్నట్లు వేలం పాటలు నిర్వహించుకొని డ్యూటీలు తీసుకునే వరకు వెళ్ళింది.ఈ నేపథ్యంలో మూడు నెలల ముందు ఇక్కడకు వచ్చిన విశాఖ శారద పీఠం అధిపతి బహిరంగంగా ఈ ఆలయంలో అర్చకులు, అధికారులు భక్తులను దొచుకుంటున్నారని అవినీతి పెరిగిందని విమర్శించటం అంతేకాక దేవాదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదులు అందాయి. రాహుకేతుదోష నివారణ మండపాల్లో విధులకు లక్షల్లో వేలం పాటలు పాడుకొని దక్కించుకునే వారు. వారు మండపాల్లో డ్యూటీలు నిర్వహించే వారు. పూజకు ఇంత అని ఖరారు చేసి వసూలు చేసే వారు.ఒక దశలో రూ.500ల పూజలకు రూ.116లు, రూ.750ల్లో రూ.500లు అలాగే ఆలయం లోపల పూజలు నిర్వహించే వారు భారీ ఎత్తున వసూలు చేసుకునే వారు.అయితే భక్తులను పీడించి వసూలు చేసుకునే సొమ్ములను సాయంత్రం అయితే వాటాలు పంచాలి. అటెండర్ నుంచి అధికారి వరకు ఎవరి పర్సంటేజ్ వారికి గుట్టుచప్పుడు కాకుండా అప్పగించాలి. బలవంతంగా వసూలు చేసిన వారికి మిగిలేది అంతంతమాత్రమే.ఇలా సాగుతున్న తరుణంలో భక్తుల నుంచి వ్యతిరేకత చోటు చేసుకోగా దీనికి తోడు దళారుల దోపిడి పెచ్చుపెరిగింది. రాహుకేతు మండపాల్లో మంత్రాలు చదివి సంపాదించే వారు అటెండర్‌కు కూడా సమాధానం చెప్పాలి. వాటా పంచిపెట్టాలి. ఇక ఆలయంలోని ప్రతి ఒక్క అధికారికి వాటా పంచిపెట్టాలి.

విలాసవంతమైన జీవితం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే ఉద్యోగులకు వచ్చే జీతంతో కాపురాలు సజావుగా సాగేది. అయితే వారికి అనుకోకుండా రాబడి రావటంతో విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడ్డారు. కొందరు పగలే కాకుండా రాత్రి వేళల్లో విందు వినోదాలకు అలవాటు పడ్డారు. తాము చేస్తున్న వృత్తిని సైతం విస్మరించి డాబాల్లో కనబడటం గమనించదగ్గ విషయం.ఇక కొందరైతే ఆక్రమ సంపాదనను బేరిజు వేసుకొని ఫైనాన్సులు, వడ్డీలకు సొమ్ములు తీసుకొని అనుభవించటం గమనించదగ్గ విషయం. కొందరు స్థిమితంగా గృహాలు నిర్మించుకున్నారు. అయితే మితిమీరిన అప్పులతో విలాసవంతం జీవితం అలవాటు పడగా చేసిన అప్పులు తీర్చలేక కుదేలౌతున్నారు.ఇక్కడ అక్రమ సంపాదనకు అలవాటు పడిన వారు నేడు కుడితిలో పడ్డ బల్లిలా గిజ గిజ లాడుకుంటున్నారు.మరి వీరి కష్టాలను శివయ్యఎలా కడతీర్చుతాడో వేచి చూడాలి.

# కమీషనర్ షాహిద్‌పై పెట్టిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నా

## నాపై ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా

## వైఎస్సార్సీ నేత, సివిల్ కాంట్రాక్టర్ గోలి శరత్ రెడ్డి

**ప్రభాతవార్త-ఏలూరు:** ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ షేక్ షాహిద్‌పై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి వున్నానని, అదే విధంగా తనపై లేనిపోని ఆరోపణలు చేసిన కమీషనర్ షేక్ షాహిద్ వాటిని నిరూపిస్తే తాను పూర్తిగా రాజకీయాలు, కాంట్రాక్టర్ వృత్తి నుండి వైదొలుగుతానని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, సివిల్ కాంట్రాక్టర్ గోలి శరత్ రెడ్డి స్పష్టం చేశారు. వాస్తవాలు వెల్లడిస్తున్నాననే తనపై కమీషనర్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేషన్‌లోని పట్టణ ప్రణాళికా విభాగంలో ప్రస్తుతం జరుగుతున్న అవినీతికి కమీషనర్ మూలకారణమని చెప్పారు. ఏలూరు నగరంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శరత్ రెడ్డి ఏలూరు కార్పొరేషన్‌కు కమీషనర్‌గా షేక్ షాహిద్ వచ్చిన మూడు నెలల నుండి అన్ని విభాగాల్లో అవినీతి పెచ్చుమీరిందన్నారు. ఒక జిల్లా కలెక్టర్‌కు సైతం లేని పిఏలు కమీషనర్ షాహిద్‌కు వున్నారన్నారు. తన వ్యవహార కార్యకలాపాలు చక్కదిద్దడానికి కమీషనర్ షాహిద్ ఏకంగా ఆరుగురు పిఏలను నియమించారని విమర్శించారు. కమీషనర్ షాహిద్ అవినీతిపై సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఆ ఫిర్యాదులో పొందుపర్చిన ఆరోపణలకు తాను కట్టుబడి వున్నానన్నారు. కాంట్రాక్టర్లకు ఒక్క బిల్లు కూడా మంజూరు చేయకుండా చేసిన పనులకు బిల్లులు సిఎఫ్ఎంఎస్ చేయాలంటే గ్రాంటు అయితే 2 శాతం, సాధారణ నిధులు అయితే 5 శాతం చెల్లించాలని హుకుం జారీ చేస్తున్నారని ఆరోపించారు. నగరంలో భవన నిర్మాణాల తనిఖీ పేరుతో సుమారు రూ.2.50 కోట్లు అవినీతికి పాల్పడ్డారని శరత్ రెడ్డి అన్నారు. నగరంలోని ఆర్‌ఆర్‌పేట ఐసిఐసిఐ బ్యాంకు వద్ద నిబంధనలకు విరుద్దంగా నిర్మితమవుతున్న భవనం నుండి రూ.12 లక్షలు, విజయవిహార్ సెంటర్ వద్ద వున్న బాలాజీ ఫ్యాన్సీ సమీపంలో నిర్మితమవుతున్న భవనం నుండి రూ.3 లక్షలు, సత్రంపాడులో నిర్మితమవుతున్న అతి పెద్ద కాంప్లెక్స్‌కు రూ.30 లక్షలు, డీ-మార్ట్ సమీపంలో నిర్మితమవుతున్న కాంప్లెక్స్ నుండి రూ.15 లక్షలు, అశోక్‌నగర్ బిల్డర్ వద్ద నుండి రూ.5 లక్షలు తీసుకున్నారని ఆరోపించారు. డీ-మార్ట్ వద్ద నిర్మాణంలో వున్న కట్టడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించకపోగా నిర్మాణంలో పాటించాల్సిన నిబంధనలను సైతం గాలికొదిలి చేపట్టారన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి కుమారుడికి ఆశీల టెండర్‌ను నిబంధనలకు విరుద్ధంగా కట్టబెట్టారన్నారు. ఇలా అనేక రూపాల్లో కమీషనర్ అవినీతికి పాల్పడ్డారని శరత్‌రెడ్డి విమర్శించారు. వాస్తవాలు వెల్లడించాననే కారణంతో తనపై కమీషనర్ లేనిపోని ఆరోపణలు చేశారన్నారు. తాను కాంట్రాక్టర్‌గా వున్న బుద్ద పార్కు నిర్వహణ అస్తవ్యస్తంగా వుందని, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ప్రచారం చేస్తున్నారని చెప్పారు. బుద్ద పార్కు అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో వుందని చెప్పుకొచ్చారు. కార్పొరేషన్ ఇఇగా పనిచేస్తున్న పి.భాస్కర్‌ను సెలవుపై వెళ్ళాలని కమీషనర్ ఒత్తిడి చేస్తున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇఇ భాస్కర్ సెలవుపై వెళ్ళిపోతే తనకు



అనుకూలంగా వున్న ఒక డిఇకి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించేందుకు సైతం కమీషనర్ తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. పట్టణ ప్రణాళికా విభాగంలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నిస్తే తనపై కావాలనే బురదజల్లేందుకు బుద్ద పార్కు అంశాన్ని తెరపైకి తెచ్చి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇదే విధంగా నగరంలో ఇతరత్రా ప్రాంతాల్లో ఇటువంటి బహుళ అంతస్తు భవనాలు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా యధేశ్చగా నిర్మించేస్తున్నారని ఆరోపించారు. అందువల్ల ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకుని విచారణ చేపట్టాలని శరత్ రెడ్డి కోరారు.



# కాణిపాకంలో కుంభాభిషేకం పూజలు

**కాణిపాకం, ఆగస్టు 20 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న ప్రధాన ఆలయ చతుర్వేద హవన సహిత మహాకుంభాభిషేకం పూజలు ఆరవ రోజు శనివారం ప్రధాన ఆలయంలో నిర్వహించారు. ఆదివారం జరుగనున్న ఆలయ మహాకుంభాభిషేకంకు సంభందించి ఈనెల 15 నుండి ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో ఏర్పాటు చేసిన యాగశాలలో రుత్వికులు, వేదపండితులు కుంభాభిషేకం పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆరో రోజు ఆలయంలో బాలాయలయంలో వున్న స్వామివారి మూర్తిని యాగశాలకు తీసుకువచ్చి శాస్త్రోక్తంగా పూజలు చేసి అష్టబంధన కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా యాగశాలలో ఉదయం చతుర్వేద పారాయణం, చతుర్వేదహవనం, లఘుపూర్ణాహుతి, కలశారాధన, నీరాజన మంత్ర పుష్పములు, మహాదాశీర్వచనం, గణపతిపూజ, పుణ్యాహావాచనం, విశేషసంధి, ద్వితీయాకాలపూజ, హోమము, అష్టబంధనము కార్యాక్రమంలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే సాయంత్రం తృతీయ కాలపూజ, తత్వార్చన, నాడీసంధానం, స్పర్శాహుతి, విశేష ద్రవ్యాహుతి, పూర్ణాహుతి తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆలయ పునర్నిర్మాణ దాతలు గాయత్రీదేవి, ఐకా రవి, జానకి, గుత్తికొండ శ్రీనివాస్, పద్మజ, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ దంపతులు ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, కాంట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఏసీ కస్తూరి,ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డిలతో పాటు వేదపండితులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# కులూమనాలిలో చిక్కుకుపోయిన జివిఎంసి కార్పొరేటర్ల బృందం

**రోడ్డు మార్గంలో బయల్దేరిన 43 మంది కార్పొరేటర్లు, వారి కుటుంబీకులు**

**- మార్గమధ్యంలో విరిగిపడ్డ కొండచరియలు - 12 గంటల పాటు ఘాట్ రోడ్‌లో ఇక్కట్లు**



**(ప్రభాతవార్త-విశాఖపట్నం):** ఉత్తర భారతదేశంలోని మునిసిపాలిటీల్లో పర్యటనకు వెళ్లిన విశాఖ కార్పొరేటర్లు బృందం చిక్కుల్లో పడింది. కొండ చరియలు విరిగిపడటంతో మార్గమధ్యంలో చిక్కుకుపోయారు. కులూమనాలి నుంచి ముండి మధ్య వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కార్పొరేటర్ల బృందం మధ్యలో ఇరుక్కుపోయింది. శుక్రవారం రాత్రి మనాలి నుంచి చండీఘడ్ వెళ్తుండగా మార్గ మధ్యలో లారీపై కొండచరియలు విరిపడటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో ఎటు వెళ్లేందుకు ఆస్కారం లేక, రాత్రి నుండి ఆ మార్గ మధ్యలో కార్పొరేటర్లు, కుటుంబ సభ్యులు చిక్కుకుపోయారు. 70 మందిలో 27 మంది కార్పొరేటర్లు రాత్రి పూట ఘాట్ రోడ్‌లో ప్రయాణం చేయ్యమని చెప్పి, మనాలిలో వుండిపోగా, మిగిలినవారంతా నాలుగు బస్సుల్లో బయలుదేరారు. మార్గమధ్యలో కొండచరియలు విరిగిపడి రహదారి మూసుకుపోవడంతో ఇరుక్కున్నారు. సుమారు పన్నెండు గంటల పాటు ఘాట్ రోడ్‌లో ప్రయాణం ఆగిపోయి అక్కడే నిలిచిపోయారు. కొండ చరియలు విరిగిపడి ట్రాఫిక్ నిలిచిపోయిందని తెలిసి ఆందోళనకు గురయ్యారు. కాగా, ఆర్మీ రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్ క్లియర్ చేయ్యడంతో ఊపిరి పీల్చుకున్నారు. మనాలి -చండీఘడ్ మార్గం పునరుద్ధరణ ఆవడంతో వీరి బస్సులు బయల్దేరాయి. కార్పొరేటర్లు వున్న బస్సులు నేరుగా ఢిల్లీ బయల్దేరాయి. కాగా, ఆరుగురు కార్పొరేటర్లు మాత్రం శనివారం ఉదయం కులూ నుంచి విమానంలో చండీఘడ్‌కు చేరుకున్నారు. మనాలిలో వున్న మరికొంతమంది మాత్రం ఆదివారం విమానంలో బయల్దేరనున్నారు. కాగా, మనాలిలో వుండిపోయిన 27 మంది కార్పొరేటర్లలో కొంతమంది అనారోగ్యంతో వున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా కార్పొరేటర్ల బృందంలో తిప్పల వంశీరెడ్డి, ఇమ్రాన్, సుజాత, సూర్యకుమారి, రాజాన రామారావు, పీవీ సురేష్, కాకి గోవిందరెడ్డి తదితర కార్పొరేటర్లకు రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్టు సమాచారం. వారందరూ ఆదివారం విమానంలో బయల్దేరనున్నట్టు తెలిసింది.

# నేతల వేధింపులకు దళిత యువకుడు ఆత్మహత్య

## సూసైడ్‌నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న కరుణాకర్

**నెల్లూరు (కావలి)..ఆగస్టు 20 ప్రభాతవార్త:** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణం ముసునూరులో నివసిస్తున్న దుగ్గిరాల కరుణాకర్ వైసిపి నేతల వేధింపులవల్ల తాను ఆత్మహత్య చేసుకుంటున్నాని సూసైడ్‌నోట్ వ్రాసి ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. కరుణాకర్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కుటుంబసభ్యులు శనివారం రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసి గగ్గోలు పెట్టారు. సూసైడ్‌నోట్‌లో మృతుడు వ్రాసిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీశైలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులు కావలి వైసిపినేత కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలవల్ల తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు మృతుడు సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నాడు. ముసునూరులో ఉన్న రెండు చెరువుల్లో ప్రభుత్వం నిర్వహించిన వేలంపాటలో లీజుకు తీసుకున్నట్లు తెలిపాడు. ఈ చెరువుల్లో గత కొంతకాలంగా చేపలను పెంచుతున్నానని తెలిపాడు. చెరువుల్లో చేపలను ఎత్తనీయకుండా వైసిపి నేతల కేతిరెడ్డి జగద్వీర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిలు అడ్డుకుంటూ వచ్చాడని ఫిర్యాదు చేశాడు. చెరువులో చేపలు కూడా చనిపోయాయని మృతుడు పేర్కొనిఉన్నాడు. పెట్టిన పెట్టుబడి రాక ఈ నేతల వేధింపులు, దౌర్జన్యాలు తట్టుకోలేక, తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు మృతుడు తెలిపాడు. మృతుని సూసైడ్‌నోట్ బయటపడడంతో తీవ్రకలకలం సృష్టించింది. ఈ నేతలిద్దరిని వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని మృతుని భార్య, కుటుంబసభ్యులు పోలీసు స్టేషన్‌ను చుట్టుముట్టి డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వారిద్దరిపై కేసు నమోదు చేశారు. వైసిపి నేతల వేధింపులకు తాళలేక దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య సంఘటనలో న్యాయం చేయాలంటూ కావలి రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణంలో మృతుని కుటుంబసభ్యులు, టిడిపి నేతలు కరుణాకర్ మృతదేహంతో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఉద్విక్త వాతావరణం నెలకొంది. పోలీసులు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్.ఐ.ఆర్ కాపీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మృతుడి భార్య, కుటుంబ సభ్యులతోపాటు టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలెపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నవ రవిచంద్ర, జ్యోతి బాబురావు, గుత్తికొండ కిషోర్‌బాబు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఏగూరి చంద్రశేఖర్, దళిత నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మృతుని ఇద్దరు కుమార్తెలను చూసిన ప్రతి ఒక్కరూ కంటనీరుపెట్టారు. మృతుని భార్య, కుటుంబ సభ్యుల రోదలతో పోలీసుస్టేషన్ ఆవరణం, వైద్యశాల ఆవరణం దద్దరిల్లింది.



రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణంలో శవంతో ధర్నా

# టీచర్లను బోధనేతర పనులకు దూరం చేయడం సరికాదు

*రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు కత్తినరసింహారెడ్డి*

**.తొట్టంబేడు, ఆగస్టు 20 ప్రభాతవార్త** టీచర్లను వివిధ యాప్‌లతో ఇబ్బందులకు గురిచేస్తూ బోధనేతర పనులకు దూరం చేస్తున్నారని ఇది మంచిది కాదని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కత్తినరసింహారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించాలంటే ఉపాధ్యాయులను బోధనేతర పనులకు దూరంగా ఉంచాలన్నారు. ప్రతి పాఠశాలకు డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 70శాతం ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల విలీనం పేరుతో 30 వేల పోస్టులను పదోన్నతులని చెప్పి ఇప్పుడు 8వేల పోస్టుల అనుమతికి దస్త్రం పెట్టడం చూస్తుంటే కేవలం ఉపాధ్యాయ లోకాన్ని మభ్యపెట్టడమే అని ఎంఎల్‌సి అభిప్రాయపడ్డారు.

# అత్యున్నత విద్యాప్రమాణాలకు శ్రీకారం

# ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగష్టు 20, ప్రభాతవార్త : విశ్వవిదా ్యలయాలు అత్యున్నత విద్యా ప్రమాణాలకు నెలవుగా ఉండాలని గవర్నర్ హరిచందన్ అన్నారు.చాన్సలర్ హోదాలో స్నాతకోత్సవం సందేశం ఇచ్చారు.రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ చరిత్రలో ఈ స్నాతకోత ్సవం సువర్ణాక్షరాలతో లిఃంచదగినదని అభిప్రాయపడ్డారు.ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి జస్టిస్ ఎన్‌వి రమణ అంచలంచెలుగా ఎదిగి అత్యున్నతమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిని చేపట్టటం మనందరికీ గర్వకారణమని తెలిపారు.విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పిహెచ్‌డి పట్టాలను మరియు ఇతర డిగ్రీలను అందుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి విద్యార్థి జీవితంలో స్నాతకోత్సవంలో పట్టాను అందుకోవడం మరపురాని రోజు అని అన్నారు.ఒక దేశంగా మనం ఎనోన ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నాము.సైన్స్ మరియు టెక్నాలజీ రంగాల్లో మౌలిక సదుపాయాలల్లో విద్య మరియు వైద్య రంగాల్లో మనం సాధిస్తున్న ప్రగతికి మనకన్నా ముందు కృషిచేసినటువంటి శాస్త్రవేత్తల కృషి మరపురానిదన్నారు.భారతదేశం ఇంకా అత్యున్నత స్థితికి చేరాల్సిన అవసరం ఉందని,ఆ బాద్యత మనందరి భుజాలపైన ఉందని ఆయన అన్నారు.యువ పరిశోధక విద్యార్థులను ఉద్దేశించి మాటా ్లడుతూ వారి దృక్పదాలను విశాల పరచుకొని తమ కోసమే కాక దేశం కోసం కూడా పాటుపడాలని చెపా ్పరు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ కి గవర్నర్‌గా ఉండడం తన అదృష్టమని ఆయన అన్నారు.దేశానికి భారత జెండాను రూపొందించడంలో కీలకభూమిక పోషించిన పింగళి వెంకయ్య కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకుంటున్నటువంటి భారత దేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ ని మరియొకసారి అభినందించారు.గవర్నర్ ప్రసంగం అయిన వెంటనే విశ్వవిద్యాలయ ఉపకులపతి,విశ్వవిద్యాలయ చాన ్సలర్ హరిచందన్,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ ,విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ లను ఘనంగా సత్కరించారు.తదుపరి ,చాన్సలర్ అనుమతితో పలువురికి అవార్డులను ప్రధానం చేశారు.విశ్వ విద్యాలయ వైస్ చాన్సలర్,విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం ముగిసింది అని ప్రకటించారు.రిజిస్ట్రార్ బి.కరుణ,రెక్టార్ పి.వరప్రసాద్ మూర్తి,ప్రిన్సిపాల్స్,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిశీలనా బృందంలో

**హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు**

**శ్రీకాళహస్తి, ఆగస్టు 20 ప్రభాతవార్త:** డిల్లీలో పాఠశాలల పనితీరును అధ్యయనం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపనున్న అధ్యయన బృందంలో తిరుపతి జిల్లా తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీపాలెం సురేష్‌కు చోటు లభించింది. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యా శాఖ కమిషనర్



సురేష్‌కుమార్‌కు ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో డిల్లీకి వెళ్ళనున్న బృందంలో ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల నుంచి 26మంది ప్రధానోపాధ్యాయులు, ఎస్సీ ఈఆర్టీ డైరెక్టర్ బండపల్లి.ప్రతాప్‌రెడ్డి, మరో ముగ్గురు కార్యాలయ అధికారులతో పాటు మొత్తం 30మంది ఉన్నారు. ఈనెల 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకు డిల్లీలోని వివిధ పాఠశాలలను పరిశీలించి అక్కడ అమలులో ఉన్న మౌళిక వసతులు, నూతన విధానాల గురించి నివేదిక రూపంలో ప్రభుత్వానికి సమర్పించనున్నారు. అంతేకాక ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో అమలు చేస్తున్న నూతన సంస్కరణల గురించి కూడా ఈ బృందం అక్కడి అధికారులకు వివరించనున్నట్లు సురేష్ తెలిపారు.

# ఏ బ్రాండ్ చెప్పు కావాలో చెప్పాలి

## ట్విట్టర్ వేదికగా చంద్రబాబుపై విరుచుకుపడ్డ ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఏ బ్రాండ్' చెప్పు' కావాలో చెప్పాలని వైఎస్ఆర్‌సార్ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. కులాల గురించి మాట్లాడితే చెప్పు చూపించే పరిస్థితి రావాలి అన్న చంద్రబాబు వ్యాఖ్యాలకు శనివారం సోషల్ మీడియా వేదికగా ఆయన ఘాటుగా స్పందించారు. ఎస్సీలుగా పుట్టాలని ఎవరూ కోరుకోరు. ఈ ముఖ్యమంత్రి ఒక క్రిస్టియన్, బీసీల తోక కోస్తా, అమరావతిలో దళితులకు ఇళ్ళ స్థలాలు ఇస్తే కుల సమతుల్యత దెబ్బతింటుంది, లాంటి కుల ప్రస్తావన చేస్తూ వ్యాఖ్యలు చేసింది ఎవరని చంద్రబాబును ప్రశ్నించారు. ఏ బ్రాండ్ చెప్పు చూపించాలో చెబితే బాగుంటుందని ప్రముఖ బ్రాండ్ చెప్పుల కంపెనీలను ఆయన సూచించారు. ఏపీలో టీడిపి హయాంలో రూ.1000 కోట్ల పెట్టుబడులు వందకుపైగా తీసుకుచ్చామని లోకేష్ వ్యాఖ్యలపై స్పందిస్తూ ఇలాంటి భారీ పెట్టుబడులు బోలెడన్ని వచ్చేవి, కాకపోతే అవి అనుకూల మీడియాలో తప్ప భూమి మీద కనపడేవి కావని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని ప్రజలకు అత్యంత అవసరమైన ఆర్థిక పరమైన పనులను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ.3వేల కోట్లు మంజూరు చేసిందని, ఆయన తెలిపారు. గడప, గడపకు మన ప్రభుత్వంలో భాగంగా గ్రామ, వార్డు, సచివాలయాలను సందర్శిస్తున్న ఎమ్మెల్యేలు, మంత్రులు స్థానికంగా అవసరమైన పనులను మంజూరు చేయడానికి ఒక్కో సచివాలయానికి రూ.20లక్షల చొప్పున విడుదల చేసిందని ఆయన అన్నారు. గత రెండు రోజులుగా టీడీపీ నియోజకవర్గ నేతలతో పార్టీ నేత చంద్రబాబు నాయుడు ముచ్చటిస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికలకు ఎక్కువ సమయం లేదు. దూకుడు పెంచాలని వారిని ఆయన కోరారని తెలుగుదేశం అనుకూల పత్రికల్లో బుల్లిబుల్లి వార్తలొస్తున్నాయి. శాసనసభ స్థానాల వారీగా పార్టీ బాధ్యులను, ఆశావాహులను ఎన్నికలకు ఇరవై మాసాల ముందు తొందరపెడుతూనే, హుషారు చేయడం 43 సంవత్సరాల పరిశ్రమ ఉన్న పార్టీ అధినేత ఇన్నాళ్ళకు చేస్తున్న మంచి పని అని తెలుగుదేశం నేతలు, శ్రేణులు సంబరపడుతున్నాయట. ఓ పక్క ఆంధ్రప్రదేశ్‌లో శ్రీవైయస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో అప్రతిహతంగా ముందుకు దూసుకుపోతోంది. మరోపక్క టీడీపీ యంత్రాంగం నీరసించి మూలుగుతోంది. ఈ నేపథ్యంలో పార్టీ నేతలను, కార్యకర్తలను ముందుకు పరిగెత్తించడానికి ముఖ్యమంత్రిగా దాదాపు 14ఏళ్ళ అనుభవం వున్న నారా చంద్రబాబునాయుడు గారు అప్పుడప్పుడైనా అమరావతి నివాసానికి రావడం మంచి పరిణామమే ! రావడమే కాదు 2024 అసెంబ్లీ ఎన్నికల గురించి మాట్లాడడం, అభ్యర్థిత్వాలను తాత్కాలికంగా ఖరారు చేయడం కూడా పచ్చచొక్కాల పార్టీ వారికి శుభవార్తే. పార్టీ అసెంబ్లీ టిక్కెట్ నీరే డబ్బులు కూడబెట్టుకోండి అంటూ కాబోయే కేండిడెట్లకు చంద్రబాబు దిశానిర్దేశం చేయడం తెలుగు ప్రజలకేమోగాని టీడీపీ శ్రేయస్సు కోరే పత్రికలకు ఆనందదాయకంగా ఉందట.

# రైల్వే మెడికల్ డైరెక్టర్

## ఎండి నాయక్‌కు అదనపు బాధ్యతలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 20 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోనల్ సెంట్రల్ ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్‌గా నియిమితులైన, గుంతకల్లు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎండి నాయక్‌కు అదనపు విధులు, బాధ్యతలను కేటాయిస్తు సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు రైల్వే డివిజన్ సిఎంఎస్‌గా పనిచేస్తున్న డా.నాయక్‌ను లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్‌గా నియమించిన విషయం విధితమే. దీంతో అయిన ఎండిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, గుంతకల్లు రైల్వే డివిజన్‌కు రెగ్యులర్ సిఎంఎస్‌ను నియమించే వరకు డాక్టర్ నాయక్, గుంతకల్లు రైల్వే డివిజన్ సిఎంఎస్‌గా అదనపు విధులు నిర్వర్తిస్తామని అధికారులు తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, డా.ఎండి నాయక్, లాలాగూడ సెంట్రల్ సెంట్రల్ ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారంలో సోమ, మంగళ, బుధవారల్లో సికింద్రాబాద్‌లోని లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్‌గా విధులు, నిర్వర్తిస్తునే, మిగిలిన రోజుల్లో గుంతకల్లు రైల్వే ఆసుపత్రి సిఎంఎస్ బాధ్యతలు నిర్వర్తిస్తారన్నారు.

# ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సెల్

**కమిషనర్ షేక్ షాహిద్**

**ప్రభాతవార్త-ఏలూరు:** ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు కమీషనర్ షేక్ షాహిద్ అన్నారు. ప్రజలు ఆయా డివిజన్ల సమస్యలను 8978999955 నెంబర్‌కు ఫోన్ ద్వారాగాని, వాట్సాప్ ద్వారాగాని తెలియ జేయవచ్చని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను ఫోన్, వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్ ద్వారా కూడా ఫిర్యాదు చేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నగరపాలక సంస్థలో క్రింది స్థాయి సిబ్బంది నుండి సంబంధిత అధికారుల వరకు ఎప్పటికప్పుడు ప్రజల నుండి అందే సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలోని పనిచేసే అధికారులు లంచాల రూపంలో వేధింపులకు గురిచేస్తే బాధితులు నేరుగా తనకు ఫిర్యాదు చేయవచ్చని కమీషనర్ చెప్పారు. అవినీతికి తావులేకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి అధికారి పనిచేయాలని సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు దళారీలతో సంబంధం లేకుండా నేరుగా సంబంధిత అధికారులను లేదా ఉద్యోగులను కలిస్తే ఆయా ఫిర్యాదులు, సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటారని చెప్పారు. నగరంలో ప్రజా సమస్యలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు అందుకు అనుగుణంగా అన్ని పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు కూడా చైతన్యవంతులై తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా సంబంధిత అధికారికి తెలపాలని అక్కడ కూడా పరిష్కారం కానిపక్షంలో తన దృష్టికి తీసుకువస్తే తక్షణ చర్యలు తీసుకుంటానని కమిషనర్ షాహిద్ స్పష్టం చేశారు. కార్పొరేషన్‌లో ప్రజా సమస్యల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ నెంబర్ ఈ నెల 22వ తేదీ నుండి అందుబాటులోకి వస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు.



# ప్రజలు నిత్యావసర సరుకులు కొనడానికి భయపడుతున్నారు

**పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్**

**అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో:** దేశంలో, రాష్ట్రంలో రోజరోజుకు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను ప్రజల నుంచి తెలుసుకోవడానికి, బిజెపి - వైకాపా ప్రభుత్వాలను ప్రశ్నించడానికి శనివారం అనంతపురం కేంద్రంలోని పాతూరు కాయగూరల మార్కెట్‌లో ఏపిసిసి అధ్యక్షులు డా.సాకే శైలజానాథ్ పర్యటించి ప్రజల కష్టాలను, చిన్న వ్యాపారస్తుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా వారితో ఏపిసిసి అధ్యక్షులు శైలజానాథ్ ఈ విధంగా మాట్లాడారు. ప్రజలు సరుకులు కొనడానికి భయపడుతున్నారు. రైతులుగానీ, చిన్నచిన్న వ్యాపారస్తులు కానీ ఏ మాత్రం లాభం లేని పరిస్థితి. రిలయన్స్ మార్ట్, డి-మార్ట్ ఇలాంఇ పెద్ద పెద్ద కార్పొరేట్ వారికి మాత్రమే పనికి వచ్చే విధంగా ఉందన్నారు. రైతులకు సహాయం చేయాలి, వ్యాపారస్తులకు సహాయం చేయాలి, తద్వారా ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులో ధరలో ఉండే విధంగా చేయాలి. నరేంద్రమోదీ, జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరూ కూడా సంపాదించుకోవాలి అనే దానిపైనే ముందుకెళ్తున్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో నిత్యవసర సరుకుల ధరలు తగ్గించడానికి మేము పోరాటం చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండ్ల ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు శాలి దాదాగాంధీ, ఎస్సీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు, జిల్లాప్రధాన కార్యదర్శి కడియాల ఫకృద్దీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెండ్లి బస్సు ఢీ కొని అన్నాచెల్లెలు మృతి

**చీమకుర్తి, ఆగష్టు 20, ప్రభాతవార్త:** ఎదురుగా వస్తున్న పెండ్లీ బస్సు ఢీకొని బైక్‌పై వస్తున్న అన్నా చెల్లెళ్ల అక్కడికక్కడే మృతిచెందారు. చీమకుర్తి మండలం పాటిమీదపల్లె గ్రామం వద్ద శనివారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన వీరిద్దరూ బయటమంజులూరు నుంచి వస్తుండగా చీమకుర్తి నుండి గంగవరం వెళ్తున్న పెండ్లీ బస్సు ఢీ కొనగా తాళ్లూరు, వంశీ, తాళ్లూరి లావణ్య అక్కడికక్కడే మరణించారు. చీమకుర్తి పోలీసులు సంఘన స్థలానికి వెళ్లారు. వారి పేర్లు, వివరాలు తెలియరావాల్సి ఉంది.

# జంటనగరాల నుంచి యశ్వంతపూర్‌కు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 20 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జంటనగరాలైన హైదరాబాద్ డెక్కన్, సికింద్రాబాద్‌ల నుంచి యశ్వంతపూర్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ డెక్కన్-యశ్వంతపూర్-హైదరాబాద్ డెక్కన్ ప్రత్యక రైళ్లు (వయా, గద్వాల-రాయ్‌చూర్-గుంతకల్లు) : హైదరాబాద్ డ ఎక్కన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07483 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 25న, గురువారంరాత్రి 7:20 గటలకు హైదరాబాద్ డెక్కన్ నుంచి బయల్దేరి, సికింద్రాబాద్ 7:45/50, కాచిగూడ 8:20/2, ఉందానగర్ 8:54/55, షాద్‌నగర్ 9:09/10, జడ్చర్ల 9:39/40, మహబూబ్‌బాద్ 10:05/07, వనపర్తి రోడ్ 10:35/50, అనంతపురం తెల్లవారుజామున 4:03/05, ధర్మవరం 5:20/25, హిందూపురం 7:25/27, యలహంక 9:28/30, యశ్వంతపూర్‌కు శుక్రవారం ఉదయం 10:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్ డెక్కన్ వెళ్లే నెంబర్ 07484 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 26న శుక్రవారం సాయంత్రం 4:15గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి యలహంక 4:36/38, హిందూపురం 5:48/50, ధర్మవరం 7:48/50, అనంతపురం రాత్రి 8:28/30, గుంతకల్లు 9:40/45, రాయచూరు 1:38/40, గద్వాల 1:00/02, వనపర్తి రోడ్ 1:24/25 మహబూబ్ నగర్ 02:45/47, జడ్చర్ల 3:05/07, షాద్‌నగర్ 03:35/36, ఉందానగర్ 4:05/06, కాచిగూడ 05:00/05, సికింద్రాబాద్ 05:25/30, హైదరాబాద్ డెక్కన్‌కు శనివారం ఉదయం 7:30 గంటలకు చేరుకుంటుంది. సికింద్రాబాద్-యశ్వంతపూర్-సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు (వయా : కర్నూలు-డోన్) : సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07485 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 26 శుక్రవారం రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి కాచిగూడ 8:20/25, ఉందాగనర్ 8:54/55, షాద్‌నగర్ 9:09/10, జడ్చర్ల 9:39/40, మహబూబ్‌నగర్ 10:05/07, వనపర్తిరోడ్ 10:35/36, గద్వాల 11:05/06, కర్నూలు అర్థరాత్రి 12:20/22, డోన్ 01:50/55, అనంతపురం 04:23/25, ధర్మవరం 05:33/35, హిందూపురం 07:25/27, యలహంక 09:28/30, యశ్వంతపూర్‌కు శనివారం ఉదయం 10:30 గంటలకు చేరుకుటుంది.

తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07486 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27 శనివారం సాయంత్రం 5:20 గటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి యలహాకం 5:28/40, హిందూపురం 6:38/40, ధర్మవరం రాత్రి 8:33/35, అనంతపురం 9:8/10, డోన్ 11 :50/55, కర్నూలు అర్థరాత్రి 12:50/52, గద్వాల 01:50/51, వనపర్తి రోడ్ 03:40/42, జడ్చర్ల 04:10/11, షాద్‌నగర్ 04:40/41, ఉందానగర్ 5:00/01, కాచిగూడ 05/35/40, సికింద్రాబాద్‌కు ఆదివారం ఉదయం 7:00 గంటలకు చేరుకుంటుంది.

## తెలుగు రాష్ట్రాల రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుతనిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 126.74 | 1,00,000 | 1,00,000 |
| నారాయణపూర్ | 37.64 | 35.39 | 1,05,000 | 98,904 |
| ఉజ్జయిని | 117.24 | 116.23 | 36,800 | 37,217 |
| జూరాల | 9.66 | 8.05 | 2,10,000 | 1,95,842 |
| తుంగభద్ర | 105.86 | 105.79 | 31,127 | 31,121 |
| శ్రీశైలం | 215.81 | 213.40 | 2,65,654 | 2,85,878 |
| నాగార్జునసాగర్ | 312.05 | 305.98 | 1,93,743 | 1,77,187 |
| మూసీ | 4.46 | 2.99 | 1,517 | 757 |
| పులిచింతల | 45.77 | 37.42 | 1,51,235 | 1,38,690 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 97.94 | 32,534 | 19,564 |
| సింగూరు | 29.91 | 28.78 | 3,003 | 3,339 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 1,600 | 1,600 |
| శ్రీరామసాగర్ | 90.31 | 85.36 | 50,774 | 70,420 |
| మధ్యమానేరు | 27.50 | 20.39 | 729 | 153 |
| దిగువ మానేరు | 24.07 | 19.18 | 602 | 3,785 |
| కడెం | 7.60 | 6.39 | 1,882 | 197 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.82 | 96,124 | 75,096 |

## పోర్టులో పేలిన సిలిండర్
## ఇద్దరు కార్మికులు మృతి - ఒకరికి తీవ్ర గాయాలు

**కాకినాడ సిటీ, ఆగష్టు 20, ప్రభాతవార్త బ్యూరో:** కాకినాడ పోర్టు వద్ద మటి్పూల్ ఏరియాలో బార్జీ ఫ్యాబ్రికేషన్ మరమ్మతుల పనులు చేపట్టేందుకు గానూ బార్జీ లోపలకు ముగ్గురు వ్యక్తులు దిగారు. వెల్డింగ్ పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో హఠాత్తుగా గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. ఈ ఘటనలో డ్రైవర్ కాలనీకి చెందిన పోలవరం శ్రీను, నాగరాజు పేటకు చెందిన రవి మృతిచెందారు. బార్జీకు చెందిన కళాసీ ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోర్టు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సెప్టెంబర్ 9 నుండి సింగరేణిలో నిరవధిక సమ్మె

**హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో సెప్టెంబర్ 9వ తేదీ నుండి కార్మికులు నిరవధిక సమ్మె చేయనున్నారు. సింగరేణిలో పనిచేస్తున్నన కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, సంస్థ లాభాల్లో వాటా ఇవ్వాలని తదితర డిమాండ్లపై గతం నుండి యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ డిమాండ్లపై దఫ దఫాలుగా యాజమాన్యంతో చర్చలు జరిపినా వేతనాలు పెంచడం లేదని వాపోతున్నారు. కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక సమ్మెకు వెళ్లాల్సి వస్తోందని కార్మిక సంఘాల జెఏసి వెల్లడించింది.

# న్యాయవ్యవస్థ కీలకం

జగన్‌తో కలిసి చేసిన జస్టిస్ నూతలపాటి వెంకటరమణ నూతన భవనాలను ప్రారంభించారు.సంబంధిత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.29 విశాలమైన ఏసీ కోర్టుల హాళ్లు, ఏడు లిఫ్టులు,న్యాయవాదులకు,కక్షిదారులకు వెయిటింగ్ హాళ్లు, క్యాంటీన్ సహా అన్ని సదుపాయాలతో నూతన కోర్టు భవనాలు అందుబాటులోకి వచ్చాయి,ఈ సందర్భంగా నూతల పాటి వెంకటరమణ మాట్లాడుతూ నూతన కోర్టు భవనాలకు తానే శంకుస్థాపన చేసానన్నారు.ఇప్పుడు వాటిని తానే ప్రారంభించడం సంతోషంగా ఉందని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.రాష్ట్రంలో న్యాయ వ్యవస్థకు సహకరిస్తానని సీఎం జగన్ అన్నారన్నారు. నిర్మాణాల పూర్తికి సీఎం జగన్ సహకరించారన్నారు. విశాఖలో కుడా కొన్ని భవనాల నిర్మాణాలు పూర్తి కావాల్సి వుందన్నారు.విశాఖలో భవన నిర్మాణాల పూర్తికి సిఎం జగన్ సహకరిస్తారని ఆశిస్తున్నానన్నారు.న్యాయవ్యవస్థలో ఖాళీలను భర్తీ చేసుకుంటూ వచ్చామన్నారు.కొన్ని రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు.భవనాల నిర్మాణాలకు కేంద్రం నిధులు ఇస్తే సహకరించినట్లువుతుందన్నారు.ఇక న్యాయస్థానాల్లో పెండిర్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లకూడదన్నారు.ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ ఉనికికే ఇబ్బందన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు సమాజంలో న్యాయ వ్యవస్థను పటిష్ట పరిచే కార్యక్రమాల్లో భాగస్వామ్యం తప్పనిసరిగా భావించాలన్నారు.సమాజంలో మార్పు కోసం న్యాయవాదులు కృషి చేయాలన్నారు.సీనియర్ న్యాయవాదులు జూనియర్లకు ప్రోత్సాహం అందిస్తే బాగుంటుందన్నారు.చాలా మంది గొప్ప మనసుతో నన్ను ఆదరించి పైకి తీసుకుని వచ్చారన్నారు.ఈ నెల 27న పదవి విరమణ చేయబోతున్నా అన్నారు. నా ఉన్నతికి,విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదులు తెలియజేస్తున్నారన్నారు.వక్తలంతా ఆంగ్లంలో ఆనర్గళంగా మాట్లాడరన్నారు.సీఎం జగన్మోహనరెడ్డి తెలుగులో మాట్లాడాక,నేను తెలుగులో మాట్లాడక పోతే బాగుండదన్నారరు.నేను,సీఎం జగన్ తెలుగులో ప్రసంగించడం సంతోషకర విషయం అన్నారు.కోర్టు భవనాల నిర్మాణాలు పూర్తి కావడం చాలా సంతోషించ దగ్గ విషయమన్నారు. రాష్ట్ర విభజన, ఆర్థిక సమస్యలు,నిధుల జాప్యంతో ఈ భవనాల నిర్మాణం ఆలస్యమైందన్నారు.జాప్యం వల్ల లాయర్లు,జడ్జీలు,బార్ అసోషియేషన్ సభ్యులు ఇబ్బంది పడ్డారన్నారు. ఇప్పటికీ ఈ కాంప్లెక్స్ పూర్తి కావడం సంతోషదాయకమన్నారు.పూర్తయిన భవనాలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు.విభజన అనంతరం ఏపీ ఆర్థికంగా వెనుకబడిందన్నారు.విభజనతో నష్టపోయామన్న భావన ప్రజల్లో ఉందన్నారు.ఈ విషయంలో కేంద్రం రాష్ట్రానికి తొడ్పాటు అందించాలన్నారు.న్యాయ వ్యవస్థకు అదనపు నిధుల విషయంలో కేంద్రం నుంచి వ్యతిరేకత వచ్చినప్పుడు మద్దతును ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌తో సహా మద్దతును ఇచ్చిన ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. న్యాయవ్యవస్థలో ఖాళీలన్ని భర్తీ కావాలన్నారు.తాను రెండు తెలుగు రాష్ట్రాల్లో జడ్జిలను ఖాళీలను చాలా వరకు భర్తీ చేసానన్నారు.అందరికి న్యాయం చేస్తూ సమతుల్యతను పాటిస్తూ తాను న్యాయమూర్తుల నియామకానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.తన హాయంలో 250 మంది హైకోర్టు జడ్జిలను,11 మంది సుప్రీం కోర్టు జడ్జిలను నియమించగలిగినట్లు తెలిపారు.న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల్లో మంచి విశ్వసనీయత పెరగాలన్నారు.రూ.55కోట్లు వ్యయం అంచనాతో ప్రారంభించిన కోర్టుల భవన సముదాయం పూర్తయ్యే సరికి రూ.100కోట్లు దాటిందన్నారు.ఈ విషయంలో సహకరించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.భవనాల నిర్మాణానికి కృషి చేసిన బార్‌అసోషియేషన్, అసోషియేషన్ పూరా ్వధ్యక్షులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అసోషియేషన్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు తెచ్చుకున్నారు.సీఎం జగన్ మాట్లాడుతూ జ్యూడిషియరీ సంబంధించి తాము పూర్తి సహకారం అందిస్తామన్నారు.ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ బహుళ అంతస్తుల కోర్టు భవనాల నిర్మాణం వలన కేసులు సత ్వరం పరిష్కారమవుతాయన్నారు. కోర్టుల భవన నిర్మాణానికి సహకరించిన ముఖ్యమంత్రి జగన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ప్రవీణ్‌కుమార్, జస్టిస్ విజయలక్ష్మి, జస్టిస్ బట్టు దేవానంద్,జస్టిస్ కృపాసాగర్, జస్టిస్ శ్రీనివాస్. జిల్లా జడ్జి అరుణ సాగరిక,బెజవాడ బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్, అసోషియేషన్ కార్యదర్శులు,సభ్యులు తదితరలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.దీనికి అనుసరణగా మంగళగిరి సికె కన్వేషన్‌లో జస్టిస్ ఎన్వీరమణకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ అతిథ్యం అందజేసింది.ఈ సందర్భంగా జస్టిస్ వెంకటరమణకు,గవర్నర్ హరిచందన్‌కు,హైకోర్టు సిజె ప్రశాంత్‌కుమార్ మిశ్రాలకు సీఎం జగన్ జ్ఞాపికలు అందజేసారు.



శిల్పకళావేదిక వద్ద మోహరించిన సైబరాబాద్ పోలీసులు

# మునావర్ 'టెన్షన్ షో'!

## శిల్పకళావేదిక వద్ద ఆద్యంతం హైడ్రామా
## తీవ్రఉద్రిక్తతల మధ్య ముగిసిన కామెడీ షో

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), ఆగస్టు 20, ప్రభాతవార్త:** స్టాండప్ కమెడియన్ మునావర్ ఫారూఖీ షో నగరంలో హైటెన్షన్ క్రియేట్ చేసింది. హిందూ దేవుళ్లను కించపర్చే విధంగా ఉండే ఇతని షోను అడ్డుకుంటామని బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో భద్రతను సవాలుగా తీసుకున్న సైబరాబాద్ పోలీసులు కనీవినీ ఎరుగని రీతిలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఐదుగురు డిసిపిల నేతృత్వంలో వెయ్యిమందికి పైగా పోలీసులు శిల్పకళావేదిక వద్దే మోహరించగా మరో రెండువందల మంది మఫ్టీలో కాపుకాశారు. అయినా బిజెపి,బిజెవైఎం కార్యకర్తలు దాదాపు 50మంది దఫదఫాలుగా శిల్పకళావేదిక వద్ద ప్రత్యక్షమవుతూ నినాదాలు చేస్తుండడంతో అక్కడి వాతావరణం మరింత వేడెక్కింది. కొందరు ఎస్‌ఓటి పోలీసుల దుస్తుల్లో సైతం వచ్చి పోలీసుల కళ్లుగప్పి లోపలికి చొరబడేందుకు యత్నించగా ముందే పసిగట్టిన పోలీసులు ఆందోళనకారులను అరెస్టుచేసి సమీప పోలీస్‌స్టేషన్లకు తరలించారు. శనివారం సాయంత్రం వరకు అసలు షో ఉంటుందా లేదా అన్న సందిగ్ధతను కొన సాగించి చివరకు వ్యూహాత్మకంగా ఒక గంట ముందే షోను ప్రారంభింపజేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రత్యేక వాహనంలో మునావర్ శిల్పకళావేదికకు చేరుకోగా సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన షో దాదాపు రెండు గంటలపాటు కొనసాగి సజావుగా ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

హిందూ దేవతలైన రాముడు సీతను కించపర్చడంతోపాటు బిజెపి అగ్రనేతలపై హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నాడన్న ఆరోపనలతో కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే మునావర్ ఫారూఖీ కామెడీ షోలను నిషేదించారు. తాజాగా ఇతని కామెడీ షో నగరంలోని శిల్పకళావేదికలో ఖరారు కావడంతో ఒక్కసారిగా వాతావరణం వెడెక్కింది. ఇతని షోను అడ్డుకుంటామని గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ గతకొన్ని రోజులుగా హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ఆయనను శుక్రవారమే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు శుక్రవారం బెంగళూరులో జరగాల్సిన తన షో జ్వరం కారణంగా రద్దుచేసి వచ్చే శుక్రవారానికి వాయిదావేసినట్లు ఇన్‌స్టాలో మునావర్ తెలిపాడు. తాను ప్రస్తుతం కోవిడ్ టెస్టు రిపోర్టుకోసం వేచి చూస్తున్నానని, శనివారం మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఇన్‌స్టాలైవ్‌లో తన కార్యక్రమం గురించి తెలియజేస్తానని చెప్పినా నెట్‌వర్క్ సరిగా లేకపోవడంతో తాను ఇన్‌స్టాలైవ్‌కి రాలేకపోయానని తెలిపాడు. మరోవైపు ఇతని షో కోసం నిర్వాహకులు శిల్పకళా వేదికలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈషోకు గతంలోనే మాదాపూర్ పోలీసులు అనుమతివ్వగా దాదాపు రెండు వేల టికెట్లను నిర్వాహకులు విక్రయించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మునావర్‌షోలు ఉంటున్నాయన్న ఆరోపనలతో అతని షోను అడ్డుకొని దయాస్‌ను తగులబెడతామని రాజాసింగ్ హెచ్చరించిన నేపథ్యంలో శనివారం ఉదయం నుంచే శిల్పకళావేదిక వద్ద సైబరాబాద్ పోలీసులు వందలాదిగా మోహరించారు. కేవలం రెండువేల మంది ప్రేక్షకులు పాల్గొనే ఈ కార్యక్రమానికి ఐదుగురు డిసిపిల నేతృత్వంలో దాదాపు 12వందల మంది పోలీసులతో బందోబస్తు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం నుంచే బిజెపి,బిజెవైఎం ఇతర హిందూ సంస్థల కార్యకర్తలు వ్యూహాత్మకంగా శిల్పకళా వేదికలోకి చొరబడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ముందే పసిగట్టిన పోలీసులు వీరిని ఎక్కడికక్కడ అరెస్టుచేసి సమీప పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఉదయం నుంచి శిల్పకళా వేదికకు వచ్చే రోడ్లన్నింటిలో గట్టి నిఘావుంచారు. ఆరు గంటలకు ప్రారంభం కావాల్సిన షో ఒక గంట ముందే ప్రారంభమై ఏడు గంటల ప్రాతంలో ముగియడంతో గండం గట్టెక్కినట్లయింది.

### వ్యూహాత్మకంగా ముగించారు

మునావర్ ఫారూక్‌షో నగరంతోపాటు తెలంగాణలో టెన్షన్‌కు దారితీయడంతో కార్యక్రమాన్ని సజావుగా ముగించేందుకు సైబరాబాద్ పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. షోకు వచ్చే ప్రేక్షకులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించారు. ఎలాంటి వస్తువులను తమవెంట తీసుకువెళ్లకుండా జాగ్రత్తపడ్డ పోలీసులు కనీసం సెల్‌ఫోన్లు, వాటర్ బాటిళ్లను సైతం అనుమతించలేదు. ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డును చూపించిన తర్వాతే వారిని లోపలికి అనుమతించారు. షోకు వచ్చేవారు నిజంగా మునావర్ అభిమానులా లేదా అభిమానుల ముసుగులోవున్న బిజెపి కార్యకర్తలా అన్న విషయంలో పోలీసులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించడంతో షో సుఖాంతంగా ముగిసింది.

# గణేశ వేడుకలపై మొదలైన పోలీసుల సన్నాహాలు

## పోలీసులకు మార్గనిర్దేశకాలు జారీ
## ట్రైకమిషనరేట్లలో ముమ్మర కసరత్తులు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఈ నెల 31న మొదలుకానున్న గణేశ చవితివేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు సన్నాహాలు చేయసాగారు. గణేష్ ఉత్సవాల హడావిడి ట్రైకమిషనరేట్లలోనే ఎక్కువగానే వుండడం తెలిసిందే. అయితే ఇతర ప్రాంతాలలోనూ ఇక్కడిలా కాకున్నా కొంత ఎక్కువగానే వుండడం విదితమే. గణేశ చవితి వేడుకలకు ఇంకా పది రోజుల సమయం వున్నప్పటికీ విగ్రహాల ఏర్పాటు, మండపాల నిర్మాణం, నిమజ్జనం సాగే మార్గం, నిమజ్జనం జరిగే ప్రాంతాల వివ రాల సేకరణలో పోలీసులు బిజీగా వున్నారు. ఈ విషయంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పోలీసులు ముందున్నారని చెప్పాలి. ఇప్పటికే సాటి సర్కారు విభాగాలతో పాటు ఆయా ప్రాంతాల ఉత్సవ కమిటీలతో ట్రై కమిషనరేట్ల అధికారులు సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించసాగారు. కాగా గ ణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్‌ను వాడడంపై గత ఏడాది ఆగ్రహం వ్యక్తం చేసి, ఆంక్షలతో అనుమతి ఇచ్చిన హైకోర్టు ఈసారి దీనిపై ఎలా స్పందిస్తుందో నని అధికారుల్లో ఆందోళన నెలకొనగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నేతలు మాత్రం తాము కచ్చితంగా ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనం చేస్తామని ఖరాకండిగా చెబుతున్నారు.


రాష్ట్ర పోలీసు, పౌర యంత్రాంగాలకు అతిపెద్ద సవాల్ అంటే గణేష్ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడమనేది అందరికి తెలిసిందే. ఇందులో పోలీసు శాఖది కీలక మైన పాత్ర అనేది విదితమే. ముంబాయి తరువాత అంతటి స్థాయిలో వేడుకలు జరిగేది హైదరాబాద్‌లోనే కావడం గమనార్హం. ఈ ఉత్సవాలు మొదలవడం ఒక ఎత్తు యితే చివరి రోజు నిమజ్జనం సందర్భంగా ఎక్కడా చిన్నపాటి అవాంతరాలు లేకుండా ఏర్పాట్లు చేయడం మరో ఎత్తు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల చిన్నా పెద్ద విగ్రహాలు కలుపుకుంటే రమారమి పది లక్షల విగ్రహాల వరకు ప్రతిష్ఠించే వీలుందని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో పెద్ద విగ్రహాలు 40 నుంచి 50 వేల వరకు వుండే వీలుంది. వీటిలో సగం వరకు ట్రై కమిషనరేట్లలోనే వుండడడం విశేషం. ఇక విగ్రహాల నిమజ్జనం కోసం ఆయా ప్రాంతాలలోని చెరువులు, కుంటను ఇప్పటికే పౌర విభాగాల అధికారులు సిద్ధం చేయసాగారు. వీటిలోని పూడికను తొలగించడం, ఎక్కువ విగ్రహాలు నిమజ్జనం అయ్యేలా చూడడం ఇందులో ఒకటి. జంట నగరా లు, శివార్ల వరకు వస్తే ట్యాంక్‌బండ్‌లో మెజారిటీ విగ్రహాలు నిమజ్జనం అవుతుంటాయి. అధికారిక లెక్కల ప్రకారం 25 వేల నుంచి 30 వేల విగ్రహాలు ట్యాంక్‌బండ్ లో నిమజ్జనం అవుతుందని చెబుతున్నా అనధికార లెక్కల ప్రకారం ఈ సంఖ్య లక్ష వరకు వుంటుందని అంచనా. ఇందులో సగానికి పైగా చిన్న విగ్రహాలే వుండడం గమనార్హం. ఈ విగ్రహాలను లెక్కలోకి తీసుకోరు. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్ చుట్టూ గల మూడు మార్గాలలో ప్రత్యేకంగా భారీ క్రేన్లను ఏర్పాటు చేస్తుం డడం విదితమే. ఇదంతా చవితి ఉత్సవాలు మొదలైన తరువాత జరిగే వ్యవహారమే అయినా దీని కోసం ఇప్పటి నుంచే నీటిపారుదల శాఖ కసరత్తులు మొదలు పెట్టిం ది. ట్యాంక్‌బండ్ తరువాత మీర్ ఆలం ట్యాంక్, సరూర్ నగర్ చెరువు, సఫిల్‌గూడ చెరువుతో పాటు శివార్లలోని పలు చెరువులు, కుంటలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయ సాగారు. గత ఏడాది హైకోర్టు జారీచేసిన ఆంక్షల నేపథ్యంలో శివార్లలో ప్రత్యేకంగా 293 ప్రాంతాలలో కుంటలను సర్కారు ఏర్పాటు చేసినా ఇవి నిమజ్జన అవసరాల ను ఏ మేరకు తీర్చగలుగుతాయనేది చూడాల్సి వుంది. ఇక చివరి రోజు నిమజ్జనం విషయానికి వస్తే శివార్లలోని బాలాపూర్ నుంచి మొదలయ్యే ఉత్సవాలు ట్యాంక్‌బం డ్ వరకు సాగి ముస్తుంది. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్‌కు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఊరేగింపులు వస్తుంటాయి. గణేష్ చవితి ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాట్ల కోసం పోలీసులు వరుసగా సమావేశాలు నిర్వహించడంలో బిజీగా వున్నారు. పౌర విభాగాల అధికారులు, గణేష్ నిర్వాహక పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించడంలో పోలీసులు తలమునకలవుతున్నారు. గణేష్ వేడుకలు సాఫీగా ముగిస్తే పోలీసులకు పెద్ద తలభారం తప్పినట్లుగా చెప్పాలి.

### ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనంపై హైకోర్టు స్పందనేమిటో?

ఇదిలావుండగా ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనంపై గత ఏడాది హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. గత ఏడాది ట్యాంక్‌బండ్‌లో గణేశ విగ్రహాల నిమజ్జనం విషయంలో చివరి వరకు సస్పెన్స్ సాగడం తెలిసిందే. అయితే చివరకు రెండు రోజుల ముందు హైకోర్టు ఆంక్షలతో ఈ ఒక్కసారికి అనుమతి ఇస్తున్నట్లు చెప్పడంతో సర్కారు ఊపిరి పీల్చుకుంది. వచ్చే ఏడాది అంటే 2022 నాటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని సర్కారు కోర్టుకు చెప్పింది. అయితే ఈ ఏడాది రానే వచ్చింది. గణేశ విగ్రహాల నిమజ్జనం విషయంలో ట్యాంక్‌బండ్‌కు ప్రత్యామ్నాయంగా ఇతరచోట్ల ఏర్పాట్లు ఏమేరకు వున్నాయనేది అధికారులు ఇప్పటి వరకు వెల్లడించలేదు . ఆఖరుకు గణేష్ ఏర్పాట్లపై ఇటీవల సర్కారు నిర్వహించిన అధికారిక సమావేశాల్లో ఈ అంశం తప్ప ఇతర అంశాలన్నింటిపైనా అధికారులు మాట్లాడారు. దీనిపై పో లీసులు కూడా మౌనంగా వున్నారు. గణేష్ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేస్తారా...? లేదా..? అనే దానిపై తాము ఇప్పుడే ఏమీ చెప్పలేమని అంటున్నారు. మరోవైపు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నేతలు మాత్రం గణేష్ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనం చేస్తామని తేల్చి చెప్పింది. గత ఏడాది సర్కారు హైకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని, చెరువులు, కుంటలు వున్నా ఇవి ఏమాత్రం తమ అవసరాలను తీర్చలేవని వారు చెబుతున్నారు. ఈ విష యంలో ప్రభుత్వమే ఏదో ఒకటి నిర్ణయం తీసుకుని కోర్టును ఒప్పించాలని వారంటున్నారు.

## కానిస్టేబుల్ ఇంట్లో తూటాల లభ్యంపై దర్యాప్తు వేగవంతం

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ అనే హెడ్ కానిస్టేబుల్ ఇటీవల ఆరువేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టు బడ్డాడు. ఏసీబీ పోలీసులు ప్రకాష్ ఇంట్లో సోదాలు చేపట్టగా నాలుగున్నర లక్షల నగదు, 41 తూటాలు లభ్యమయ్యాయి. 9 ఎంఎం తుపాకీకి సంబంధించిన ఒక తూటా, 303 వెపన్‌కు సంబంధించినవి 40 తూటాలు ఉన్నాయి. వీటన్నింటిని స్వాధీనం చేసుకొని పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిందితుడు ప్రకాష్‌పై కేసు నమోదు చేశారు. ప్రకాష్ ఇంట్లో దొరికిన బుల్లెట్లపై ఇటు పోలీసు వర్గాల్లో పట్టణంలో చర్చనీయాంశమైంది.



ఎసిబికి చిక్కిన కానిస్టేబుల్ ప్రకాష్(ఫైల్)

### తూటాలు ఎక్కడివి అనే కోణంలో దర్యాప్తు వేగవంతం

ఏసీబీకి చిక్కిన హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ ఇంట్లో దొరికిన తూటాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. అన్ని తూటాలు కొద్ది సంవత్సరాలుగా నింది తుడి దగ్గర ఎందుకు ఉన్నాయనే విషయంపై ఆరా తీస్తున్నారు. గతంలో అతను పని చేసిన ప్రాంతాలలో ఆయన పనితీరుపై సమాచారాన్ని సేకరించే పనిలో ప్రత్యేక పోలీసు టీం నిమగ్నమైంది. లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన దానికంటే బుల్లెట్లు కలిగి ఉండడం పెద్ద నేరం కాబట్టి తీవ్రవాదులు, ఉగ్రవాదులపై పెట్టిన కేసులు పెట్టే అవకాశం ఉంది. నగదు బుల్లెట్ల లభ్యంపై పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్‌ను వార్త వివరణ కోరగా దర్యాప్తు వేగవంతం చేశామని త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

# వన్డే సిరీస్ టీమిండియా కైవసం



## ఐదు వికెట్ల తేడాతో రెండో మ్యాచ్ విక్టరీ

**హారారే:** భారత్ జింబాబ్వేలమధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో తొలిమ్యాచ్‌ను ఓపెనర్లతోనే సులువుగా విక్టరీ సాధించిన టీమిండియా రెండో మ్యాచ్‌లో భారత్ జట్టును జింబాబ్వే ఆటగాళ్లు కట్టడిచేసారు. బౌలింగ్‌తో బ్యాటర్లకు ఒకదశలో వణుకే పుట్టించారు. శనివారం హారారేవేదికగా జరిగిన రెండో వన్డేలో భారత్ ఎట్టకేలకు ఐదు వికెట్ల తేడాతో జింబాబ్వేపై నెగ్గింది. దీనితో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2:1తో సొంతంచేసుకుంది. 162 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాను జింబాబ్వే బౌలర్లు కొంత కట్టడిచేసారు. అయినప్పటికీ సంజుశాంసన్ 39 బంతుల్లో 43 నాటౌట్‌గా నిలిచాడు. ఆతని ఖాతాలో మూడుఫోర్లు, నాలుగు సిక్సర్లు పడ్డాయి. చివరి వరకూ ఉండి జట్టుకు విజయం అందించాడు. శిఖర్‌ధావన్(33) శుభమన్ గిల్ 33 పర్వాలేదనిపించారు. జింబాబ్వే బౌలర్లలో లూకె జాంగ్వె రెండు వికెట్లు తీసాడు. ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 2022సీజన్ అనంతరం కెఎల్ రాహుల్ మళ్లీబ్యాట్‌పట్టలేదు. స్పోర్ట్స్ హెర్నియాతో ఇంగ్లండ్ పర్యటనకు దూరమైన ఆతడు కరోనా కారణంగా విండీస్‌తో జరిగిన టి20 సిరీస్‌కు దూరం అయ్యాడు. ఆసియాకప్‌కు ముందు జింబాబ్వేతో జరుగుతున్న వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా ఎంపికైన రాహుల్ తొలి వన్డేలో బ్యాటింగ్‌చేయలేక పోయాడు. అయితే రెండో వన్డేలో ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఓపెనర్లుగా రాహుల్ ఒకటి, శిఖర్‌ధావన్‌లుకలిసి ఆడితే రాహుల్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. ఇషాన్‌కిషన్ కూడా ఆరుపరుగులకే ఔట్ అయ్యాడు. శుభమన్‌గిల్, ధావన్‌లు జట్టును ఆదుకున్నారు. వీరు పెవిలియన్‌కు చేరగా దీపక్ హుడా, శాంసన్‌లు జట్టును విజయంవైపు నడిపించారు. చివరిలో హుడా ఔట్ అయినా సిక్సర్‌తో సంజు జట్టుకు విజయం అందించాడు.

అంతకు ముందు బ్యాటింగ్ చేసిన జింబాబ్వేజట్టు 38.1 ఓవర్లలో 161 పరుగులకు ఆలౌట్ అయింది. సీన్ విలియమ్స్ 42 బంతుల్లో 42 పరుగులు చేసింది. రైన్‌బర్ల్ 47 బంతుల్లో 39 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. భారత బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 3మూడు వికెట్లతో చెలరేగాడు. సిరాజ్, ప్రసిద్, కుల్దీప్ అక్షర్‌దీపక్ హుడా తలా ఒక వికెట్ తీసారు. చాలా రోజులతర్వాత శార్దూల్‌ఠాకూర్ బౌలింగ్‌లోమళ్లీ మెరిసాడు. ఆల్‌రౌండర్‌గా జట్టులో ఉంటున్నా బ్యాటింగ్ బౌలింగ్‌లో దారుణంగా విఫలం అయి జట్టులో చోటుకోల్పోయాడు. దీపక్ చాహర్ చివరినిమిషంలో రెండో వన్డేనుంచి తప్పుకోడంతో తుదిజట్టులోకి వచ్చిన శార్దూల్ ఠాకూర్ మూడు వికెట్లతోమెరిసాడు. ఆరంభంలో సిరాజ్ కట్టుదిట్టంగా బౌలింగ్‌చేస్తూ జింబాబ్వేను పరుగులు చేయకుండా అడ్డుకున్నాడు. ఓపెనర్ కైటానో ఏడు వికెట్లు తీసాడు. మరికాసేపటికే బౌలింగ్‌కు వచ్చిన శార్దూల్ ఇన్నోసైంట్‌కైయా 16ను బోల్తా కొట్టించాడు. మరికాసేపటికే వెస్లీ రెండుకెప్టెన్ చకబ్వా రెండుపరుగులతో వెంటవెంటనే పెవిలియన్‌కు చేరారు. సికిందర్‌రాజా 16ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్‌కు పంపాడు. దాంతో 72 పరుగులకే జింబాబ్వే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈదశలో జతకలిసిన సీన్ విలియమ్స్ రైన్ బర్ల్‌జట్టును ఆదుకున్నారు. వీరుధాటిగా ఆడుతూ స్కోరు వేగం పెంచగలిగారు. విలియమ్స్‌ను హుడా ఔట్‌చేసాడు. తర్వాత వచ్చిన బ్యాటర్లు రాణించలేక పోవడంతో జింబాబ్వే తొలి వన్డే స్కోరుకంటేతక్కువపరుగులు నమోదుచేసింది.



## అంతర్జాతీయ క్రికెట్‌కు ఝులన్ గోస్వామి గుడ్‌బై

**న్యూఢిల్లీ:** భారత మహిళా క్రికెట్ జట్టు సీనియర్‌పేసర్ ఝులన్‌గోస్వామి అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెపుతోంది. గడచిన రెండుదశాబ్దాలుగా సాగినక్రికెట్ ప్రస్థానానికి వచ్చేనెలలో ఆమె ముగింపు పలికేందుకు నిర్ణయించుకుంది. సెప్టెంబరులో ఇంగ్లండ్‌తో ఆడే మూడో వన్డే ఆమె చివరి మ్యాచ్ అని వెల్లడించింది. దీనితో ఆమ్యాచ్‌తో ఝులన్‌కు ఘనంగా వీడ్కోలు ఇవ్వాలని బిసిసిఐ నిర్ణయించింది. 39 ఏళ్ల ఝులన్ గోస్వామి ఈ ఏడాది మార్చిలో జరిగిన వన్డే ప్రపంచకప్ తర్వాతనుంచి భారత జట్టుకు దూరంగా ఉన్నారు. ప్రపంచకప్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆమె చివరిసారిగా కనిపించారు. ఆ తర్వాత జులైలో శ్రీలంకతో జరిగిన సిరీస్‌కు ఎంపికచేయలేదు. అయితే అనూహ్యంగా వచ్చేనెలలోజరిగే ఇంగ్లండ్ సిరీస్‌కు బిసిసిఐ గోస్వామిని ఎంపికచేసింది. సెప్టెంబరు 18నుంచి భారత మహిళల జట్టు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడుతుంది. ఈ సిరీస్‌కు ఝులన్‌ను ఎంపికచేయడం గమనార్హం. మహిళా క్రికెట్‌కు రెండు దశాబ్దాలపాటు ఆమె అందించిన సేవలను గౌరవించాలని బిసిసిఐ నిర్ణయించిందని తెలుస్తోంది. సెప్టెంబరు 24న లార్డ్స్ మైదానంలో జరిగేమూడో వన్డే ఆమెకు చివరిమ్యాచ్ అని బిసిసిఐ అధికారి ఒకరు వెల్లడించారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన ఝులన్ 19 ఏళ్ల వయసులోనే క్రికెట్‌జట్టులోకివచ్చింది. రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లోబౌలర్‌గా, కెప్టెన్‌గా తనకు ఎదురులేదనిపించింది. వన్డేల్లో 250 వికెట్లు పడగొట్టి ఈఘనత సాధించిన తొలి మహిళాక్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఏదేశానికిచెందిన మహిళాక్రికెటర్లు ఆమె దరిదాపుల్లోకికూడా లేకపోవడం గమనార్హం. మొత్తం 12 టెస్టులు, 201 వన్డేలు, 68 టీ20లు ఆడిన ఝులన్ అన్ని ఫార్మాట్లలో కలిపి తన కెరీర్‌లో అత్యధికంగా 352 వికెట్లు తీసింది. ఈ ఘనత సాధించిన ఏకైక మహిళా బౌలర్ గోస్వామి ఒక్కరే.

## తూచ్ అన్నీ పుకార్లే..

### ఇన్‌స్టాలో చాహల్ ధనశ్రీల స్పష్టత



**ముంబై:** టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ ఆతని సతీమణి ధనశ్రీవర్మల వైవాహిక జీవితంపై వస్తున్న పుకార్లన్నీ తూచ్ అని ఇద్దరు స్పష్టంచేసారు. విడాకుల వార్తలను ఇద్దరూ కండించారు. మాకాపురంలో నిప్పులు పోయవద్దని సోషల్ మీడియా వేదికగా అభిమానులను అభ్యర్థించారు. ఇంతటితో ఈ ప్రచారం ఆపేయాలని వేడుకున్నారు.

ముందుగా చాహల్ ఇన్‌స్టాలో అభిమానులను కోరగా ఆ తర్వాత అదేపోస్ట్‌ను ధనశ్రీవర్మ షేర్‌చేసింది. దాంతో వారి విడాకుల వార్తలు పుకార్లేనని స్పష్టంఅయింది. వీరి విడాకుల వార్తల నేపథ్యంలో ఇద్దరి లవ్‌స్టోరీకూడా చర్చనీయాంశం అయింది. వీరి ప్రేమకథను తెలుసుకునేందుకు నెటిజన్లు తెగ ఆసక్తిచూపుతున్నారు. కరోనా లాక్‌డౌన్ కారణంగా చాహల్ ధనశ్రీలమధ్య ప్రేమచిగురించింది. ధనశ్రీవర్మ డాన్స్ క్లాసులతో టీచర్ టీచర్ అంటూనే చాహల్‌ట్రాక్‌లోకి తెచ్చాడు. అనంతరం 22 డిసెంబరు 2020లో ఇద్దరూ ఒక్కటయ్యారు. పెళ్లికాకముందు ధనశ్రీ చాహల్‌తో ఐపిఎల్ 2020 సీజన్‌కోసం దుబాయికి వచ్చింది. గ్యాలరీలో ఫన్‌చేస్తూ చాహల్‌ను ఎంకరేజ్‌చేసింది. అలా ఒక్కటైన జంట చాలా అన్యోన్యంగా ఉంటున్నట్లుప్రకటించింది.

## ఫుట్‌బాల్ అధ్యక్ష ఎన్నికల్లో భూటియా పోటీ



**కోల్‌కతా:** టీమిండియా మాజీ ఫుట్‌బాల్ దిగ్గజం బైచుంగ్ భూటియా ఎన్నికలరంగంలోకి దిగాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య ఫిఫా నిషేధం ఎదుర్కొన్న అఖిలభారత ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షపదవి కోసం నామినేషన్ దాఖలుచేసాడు. నామినేషన్ల ప్రక్రియకు చివరిరోజు శనివారమే. 28న కార్యనిర్వాహక కమిటీకి ఎన్నికలు జరుగుతాయి. భూటియాతోపాటు మాజీ ఆటగాడు కళ్యాణ్‌చౌబె కూడా అధ్యక్షుడిగా పోటీచేస్తున్నారు. బూటియా పేరును మాజీ ప్లేయర్ దీపక్‌మండల్, మధుకుమారిలు ప్రతిపాదించారు. ప్రస్తుతం మధుకుమారి ఎలక్టోరల్‌కాలేజ్‌లో కీలకంగా ఉన్నారు. ఎఐఎఫ్‌ఎఫ్ అధ్యక్షపదవికి నామినేషన్ దాఖలుచేసా. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు మాజీ ఆటగాల్లు కూడా పోటీపడొచ్చనేక్రమంలో భారత ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు సేవచేసేందుకు అవకాశం వస్తుందని భావిస్తున్నట్లు తెలిపాడు. ప్లేయర్లుగా రాణించిన మేం పాలకులుగా కూడా మంచి పేరుతెస్తామన్నాడు. ఫుట్‌బాల్ ఢిల్లీ అధ్యక్షుడుషాజీ ప్రభాకరన్, మాజీ ఆటగాడు యూజెనెసన్ లింగ్డోకూడా నామినేషన్లుదాఖలుచేసారు. ఎన్నికలుజరిగి పాలకమండలి ఏర్పాటయితే భారత ఫుట్‌బాల్‌సంఘం పై విధించిననిషేధాన్ని ఫిఫా తీసేసే అవకాశం ఉంది. అక్టోబరులో అండర్17 మహిళలఫుట్‌బాల్ ప్రపంచకప్ నిర్వహించుకునే ఛాన్స్ భారత్‌కే దక్కుతుంది. భారత ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడిగా ఉన్న ప్రఫుల్ పటేల్‌ను ఇటీవల సుప్రీంకోర్టు తొలగించి అడ్మినిస్ట్రేటివ్ కమిటీని నియమించింది. దీనితో ఫుట్‌బాల్‌పాలక వ్యవహారాల్లో థర్డ్‌పార్టీ జోక్యంపై ఫిఫా ఎఐఎఫ్‌ఎఫ్‌పై నిషేధం విధించింది.

## గాయంతో షాహీన్‌షా ఆఫ్రిది ఔట్!



**ఇస్లామాబాద్:** ప్రతిష్టాత్మక ఆసియాకప్ 2022 మెగా టోర్నమెంట్ ప్రారంభం అయినవేళ ఇందులోభాగంగా బలమైన భారత జట్టును ఎదుర్కొనడానికి సిద్ధపడుతున్న ప్రస్తుతపరిస్థితుల్లో పాకిస్థాన్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. ఆసియా కప్‌లో భారత్‌పై ప్రతీకారం తీర్చుకోడానికి ఎప్పుడెప్పుడా అని బాబర్ ఆజమ్‌టీమ్ ఎదురుచూస్తున్న తరుణంలో బౌలింగ్ వెన్నెముక అయిన పేసర్ షహీన్‌షా ఆఫ్రిది గాయపడ్డాడు. ఆసియాకప్ 2022 టోర్నమెంట్‌నుంచి పూర్తిగావైదొలిగాడు. అదొక్కటేకాదు తర్వాత ఇంగ్లండ్‌లో పర్యటించాల్సిన జట్టులోకూడా ఆతనికి చోటు ఉండకపోవచ్చని అంచనా.

## కళ తగ్గిన బులియన్ మార్కెట్


**ముంబై, ఆగస్టు 20:** బంగారం కొనాలకునే వారికి గుడ్‌న్యూస్. శనివారం పసిడి ధరలు మరింత తగ్గాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.100 తగ్గి రూ.47,800 గా కొనసాగుతోంది. అదేవిధంగా 24క్యారెట్ల బంగారం ధర రూ.100 తగ్గి రూ.52,150వద్ద ఉంది. ఇక వెండి కూడా అదేదారిలో పయనిస్తోంది. వెండి రూ.400 తగ్గి కిలో రూ.62 వేలుగా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,800గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర రూ.52,150గా ఉంది. అదేవిధంగా వెండి ధర రూ. 62 వేలుగా నమోదైంది.



విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.47,800, 24 క్యారెట్ల ధర 52.150 రూపాయల వద్ద ఉండగా, విశాఖ పట్నంలో 22 క్యారెట్ల ధర 47,800 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 52,150 రూపాయల వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.47,850, 24 క్యారెట్ల ధర రూ.52,200, చెన్నైలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.48,220గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,600గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.47,800, 24 క్యారెట్ల ధర రూ.52,150గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.47,950గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,310గా నమోదైంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.47,800గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,150గా ఉంది. ఇకపోతే కేరళలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,800 గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర 52,150 రూపాయల వద్ద కొనసాగుతోంది.

## మొబైల్ డిస్‌ప్లేల దిగుమతిపై 15% కస్టమ్స్ సుంకం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** మొబైల్ ఫోన్ డిస్‌ప్లే దిగుమతిపై 15శాతం కస్టమ్స్ సుంకం వర్తిస్తుందని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్ (సిబిఐసి) తెలిపింది. ప్రస్తుతం మొబైల్ ఫోన్‌ల డిస్‌ప్లేలపై 10శాతం కస్టమ్స్ సుంకం, డిస్‌ప్లే అసెంబ్లీ తయారీకి ప్రత్యేకంగా ఇన్‌పుట్‌లు లేదా విడిభాగాల దిగుమతులపై సుంకం లేదు.



సెల్యులార్ మొబైల్ ఫోన్ డిస్‌ప్లే అసెంబ్లీలో టచ్ ప్యానెల్, కవర్ గ్లాస్, లెడ్ బ్యాక్‌లైట్, డిస్‌ప్లే ఫంక్షన్‌లు, బ్రైట్‌నెస్ పెంపొందించే ఫిల్మ్ రెండరింగ్ కోసం ప్రత్యేకంగా అవసరమైన ఎఫ్‌పిసి ఉంటాయి. ఫీల్డ్ ఆఫీస్‌లకు పంపిన సర్క్యులర్‌లో, సిడిఐసి మొబైల్ ఫోన్ డిస్‌ప్లే అసెంబ్లీని కేవలం బ్యాక్ సపోర్ట్ ఫ్రేమ్‌తో మెటల్/ప్లాస్టిక్ జోడించి దిగుమతి చేసుకుంటే 10శాతం సుంకం విధిస్తున్నారు. సిమ్ ట్రే, యాంటెన్నా పిన్, స్పీకర్ నెట్, పవర్ కీ, స్లైడర్ స్విచ్, బ్యాటరీ కంపార్ట్‌మెంట్, వాల్యూమ్, పవర్, సెన్సార్లు, స్పీకర్లు, ఫింగర్ ప్రింట్ మొదలైన వాటికి ఫ్లెక్సిబుల్ ప్రింటెడ్ సర్క్యూట్‌లు వంటి ఏదైనా ఇతర వస్తువులు డిస్‌ప్లేతో పాటు అమర్చబడి ఉంటే, మెటల్/ప్లాస్టిక్ బ్యాక్ సపోర్టు ఫ్రేమ్‌తో లేదా లేకుండా అసెంబ్లీ, అప్పుడు మొత్తం అసెంబ్లీ దిగుమతి చేసుకుంటే 15శాతం సుంకాన్ని వసూలు చేస్తారు. ఈ సర్క్యులర్ పరిశ్రమకు పెద్ద ఉపశమనాన్ని కలిగిస్తుంది. అనవసరమైన వ్యాజ్యాలను నివారిస్తుంది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 87 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 109 |
| విత్ స్కిన్ | (with skin) | 158 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 180 |

## వాణిజ్యం

## నాన్-రెసిడెంట్ కార్పొరేట్లకు ఊరట

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** భారతదేశంలో శాశ్వతంగా ఉంటూ కార్యకలాపాలు నిర్వహించకపోవడం లేదా స్థిర వ్యాపార స్థలం లేని నాన్-రెసిడెంట్ కార్పొరేట్ సంస్థలకు పన్ను భారం తగ్గించే కీలక నిర్ణయాలను ఆదాయపు పన్ను శాఖ తీసుకుంది. రెమిటెన్సులు, టూర్ ప్యాకేజీల పై 5శాతం టిసిఎస్ చెల్లింపుల నుంచి ఆయా సంస్థలను మినహాయిస్తూ ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు ఒక నోటిఫికేషన్ జారీచేసింది. ఈ మేరకు ఐటి నియమాల్లో మార్పు చేస్తున్నట్లు వెల్లడించింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 206 సి కింద మినహాయింపు పరిధిని విస్తరిస్తున్నట్లు తెలిపింది. కాగా తాజా నిర్ణయ నాన్-రెసిడెంట్లపై పన్ను భారాన్ని తగ్గిస్తుందని, అలాగే విదేశీ సంస్థలకు అనుగుణంగా మార్పులు చోటుచేసుకుంటున్న భారతీయ పన్నుచట్టాలపై మరింత విశ్వాసాన్ని పెంపొందిస్తుందని ఎఎంఆర్‌జిఅండ్ అసోసియేట్స్ డైరెక్టర్ అన్నారు.



## షేరు విలువలు మా చేతుల్లో లేవు : పేటిఎం సిఇఒ

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** వరుస నష్టాలతో సతమతమవుతున్న పేటిఎంను లాభాల్లోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆ కంపెనీ సిఇఒ, ఎండి విజయ్ శేఖర్ శర్మ అన్నారు. అయితే షేరు విలువ ప్రభావితం చేయడమనేది తమ చేతుల్లో లేదని పేర్కొన్నారు.

విస్తరణ బాటలో ఉందని, 2019-20 నుంచి మానిటైజేషన్ మోడ్‌లోకి వచ్చిందని ఆయన పేర్కొన్నట్లు పలువురు వాటాదారులు చెప్పారు. 2023 సెప్టెంబర్‌తో ముగిసే త్రైమాసికం నాటికి కంపెనీ లాభాల్లోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కంపెనీ షేరు విలువ గురించి మాట్లాడుతూ విలువను తాము ప్రభావితం చేయలేమని విజయ్ శేఖర్ శర్మ పేర్కొన్నారు. షేరు విలువను అనేక అంశాలు వెనకుండి నడిపిస్తాయని పేర్కొన్నారు. కంపెనీ




దీనికి అనేక అంశాలు దోహదం చేస్తాయని చెప్పారు. ఈ మేరకు పేటిఎం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన వాటాదారులనుద్దేశించి ప్రసంగించారు. ఎజిఎంలో పలువురు వాటాదారులు కంపెనీ లాభదాయకత గురించి పేటిఎం షేరు విలువ గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఐపిఒ సమయంలో పేటిఎం ఇష్యూ ధర రూ.2,150 ఉండగా, శుక్రవారం ఆ కంపెనీ షేరు విలువ రూ.771 వద్ద ముగిసింది. ఇష్యూ ధరతో పోలిస్తే షేరు విలువ దాదాపు సగానికిపైగా పడిపోవడంపై వాటాదారులు ప్రశ్నించారు. దీనిపై విజయ్ శేఖర్ శర్మ స్పందించారు. 2018-19 వరకు కంపెనీ లాభదాకత దీంట్లో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. కంపెనీ వృద్ధి కూడా షేరు విలువను ప్రభావితం చేస్తుందన్నారు. ఈ రెండింటితో పాటు అంతర్జాతీయ ఇన్వెస్టర్లు, ఇతర అంశాలు కూడా ప్రభావం చూపిస్తాయన్నారు. కంపెనీని లాభాల్లోకి తీసుకొచ్చేందుకు యాజమాన్యం తమ వంతు కృషి చేస్తోందన్నారు. ప్రతి రూ.100 లావాదేవీకి ప్రస్తుతం కంపెనీ 4 నుంచి 14 పైసలు ఆర్జిస్తోందని చెప్పారు.

## రికార్డుస్థాయిలో సౌర విద్యుత్ వెలుగులు

**ముంబై, ఆగస్టు 20:** దేశంలో ఈ యేడాది జనవరి-జూన్ కాలంలో రికార్డుస్థాయిలో 7.2 గిగావాట్ల సౌర విద్యుత్ తోడైంది. 2021 సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఇది 59శాతం వృద్ధి అని మెర్కామ్ ఇండియా రిసర్చ్ తెలిపింది. భారత సౌర విద్యుత్ మొత్తం సామర్థ్యం ప్రస్తుతం 57 గిగావాట్లకు చేరుకుంది. గతేడాది జనవరి-జూన్‌లో 4.5 గిగావాట్ల సౌర విద్యుత్ కొత్తగా జతకూడింది. 2022 ఏప్రిల్-జూన్‌లో 59శాతం అధికమై 3.9గిగావాట్లు తోడైంది. 2022 జనవరి-జూన్‌లో అలాగే జూన్ త్రైమాసికంలో ఈ రంగంలో అత్యధిక సామర్థ్యం జతకూడింది. సరఫరా పరిమితులు, పెరుగుతున్న ఖర్చులతో అధిక సవాళ్లు ఉన్నపటికీ సౌరశక్తి విషయంలో భారత్ అత్యుత్తమ పనితీరు కనబరిచిందని మెర్కామ్ కేపిబల్ గ్రూప్ సిఇఒ తెలిపారు. ఏప్రిల్-జూన్‌లో 9 గిగావాట్ల ప్రాజెక్టుల కోసం వివిధ ప్రభుత్వ సంస్థలు టెండర్లను పిలిచాయి. 2021తో పోలిస్తే ఇది 8శాతం వృద్ధి. 2022 ఏప్రిల్ ఒకటి నుంచి సోలార్ మాడ్యూల్స్‌పై 40, సోలార్ సేల్స్‌పై 25శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీ అమలవుతోంది. దీంతో వీటి ధరలు గణనీయంగా పెరగాయని ఆయన అన్నారు.



## డెక్కన్ అర్బన్ బ్యాంకు లైసెన్స్ రద్దు

**ముంబై, ఆగస్టు 20:** నిబంధనలు పాటించని బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపిస్తోంది. డెక్కన్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు ఆఫ్ కర్ణాటక లైసెన్స్‌ను రద్దు చేయాలని నిర్ణయించింది. దీనితో పాటు కోఆపరేటివ్ బ్యాంకుల కమిటీ రిజిస్ట్రార్‌ను బ్యాంకు మొత్తం డబ్బును నిర్వహించాలని కోరింది. ఇందుకోసం ఓ అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు కూడా జారీచేసింది ఆర్‌బిఐ. కర్ణాటక సహకార బ్యాంకు దక్కన్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుకు ఎలాంటి ఆదాయ మార్గాలు లేవు. అందుకే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ చర్య తీసుకుంది. బ్యాంకు ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది. బ్యాంకు డిపాజిటర్లకు డబ్బును తిరిగి ఇవ్వడానికి మూలధనం లేదు. అటువంటి బ్యాంకు ఖాతాదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, ఆర్‌బిఐ దాని లైసెన్స్‌ను రద్దు చేయాలని నిర్ణయించింది. బ్యాంకు లైసెన్స్ రద్దు చేసిన తర్వాత ఖాతాదారులు తమ ఖాతా నుంచి డబ్బు తీసుకోలేరు. డబ్బును కూడా డిపాజిట్ చేయలేరు. బ్యాంకు ఇకపై ఎలాంటి బ్యాంకింగ్ వ్యాపారం చేయదు. సెక్షన్ 56తో పాటు బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949లో సెక్షన్ 11(1), సెక్షన్ 22(3) (డి) నిబంధనలను పాటించనందుకు ఆర్‌బిఐ ఈ చర్య తీసుకుంది. అదే సమయంలో బ్యాంకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ 22 (3)(బి), 22(3)సి, 22 (3)డి, 22(3) ఇ కూడా విఫలమైంది. దక్కన్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులో డబ్బు డిపాజిట్ చేసిన ఖాతాదారులు రూ.5 లక్షల డిపాజిట్‌పై బీమా సౌకర్యం పొందుతారు. ఈ బీమా డిపాజిట్ ఇన్సూరెన్స్, క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డిఐసిజిసి) బీమా పథకం ద్వారా అందుబాటులో ఉంటుంది. కోఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారులకు ఆర్థిక భద్రత కల్పించే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ డిఐసిజిసి కావడం విశేషం. అటువంటి పరిస్థితిలో ఖాతాదారుడి రూ.5 లక్షల డిపాజిట్‌పై, డిఐసిజిసి అతనికి పూర్తి బీమా క్లెయిమ్‌ను ఇస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.